ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వనపర్తి
మంగళవారం 22, ఆగస్టు 2017, పేజీలు 20



డీఎస్సీపై సందిగ్ధం!



- సుప్రీం కోర్టు ఆదేశాల అమలుకు నోచుకునేనా...?
- ఆందోళనలో నిరుద్యోగులు
- జిల్లా వ్యాప్తంగా 205 ఖాళీలు
- టెట్ ఫలితాల విడుదలైనా స్పందించని సర్కారు

3



మురుగు కాల్వను శుభ్రం చేసేందుకు రాళ్లు లేపుతున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

మండల సమావేశంలో అధికారపక్ష నాయకుల వాగ్వాదం

- ట్రాన్స్‌కో ఏఈపై సభ్యుల ఆగ్రహం
- ఏమి చెప్పలేకపోయిన ఎంపీపీ
- సభకు హాజరుకాని వైద్య సిబ్బంది

4

ఆక్రమణకు గురైన భూమి

ఆత్మకూరు మండలం రేచింతల గ్రామ శివారులోని సర్వేనెంబర్ 18లో 4 ఎకరాల 19 గుంటలు

3



రికార్డుల ప్రకారమే...

- జేకే మోహన్, తహసీల్దార్, ఆత్మకూరు

నేను ఆత్మకూరులో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రికార్డుల ప్రకారమే విధులు నిర్వర్తిస్తున్నా. ఇంతకుముందు అధికారులు ఏదైనా పొరపాట్లు చేసిండొచ్చు. ఆర్ఓఆర్ ప్రకారమే నడుచుకుంటున్నా. మీరు చెబుతున్న కొండ వెంకటయ్య వారసులు పట్టణాల్లో ఉంటున్నారు. కాస్తుకు లేరు.

భూ..మాయ

- ఆంధ్రజ్యోతి,వనపర్తి

జిల్లాలో రెవెన్యూ అధికారుల తీరు రోజురోజుకూ వివాదాస్పదమవుతోంది. కాసులకు కక్కుర్తిపడిన అధికారులు అక్రమార్కులకు వంతపాడుతూ సామాన్యుడికి అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం వేదికగా జరిగిన భూ మాయ రెవెన్యూ లంచవతారుల నిజరూపాన్ని బయటపెడుతోంది. కనీస అవగాహన లేకుండా, ఖచ్చితంగా దొరికే అవకాశం ఉన్నా సరే ఎవరేం చేస్తారులే? అనే ధీమాతో చేసిన ఈ భూ బదలాయింపు వల్ల ముగ్గురు సామాన్యులకు అన్యాయం జరిగింది. పూర్తిగా రికార్డులను మార్చేసి, అసలు యజమానుల పేర్లు తొలగించి ఇతరులకు భూమిని కేటాయించారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం భూ రికార్డులను నవీకరించి, అసలు లబ్ధిదారులకు న్యాయం చేసే ప్రక్రియను చేపడుతుండగా ఇలాంటి ఘటనలు జరుగుతుండటం ఆ శాఖలో ఉన్న అవినీతికి అద్దం పడుతోంది.



- చేతివాటం ప్రదర్శించిన ఆత్మకూరు రెవెన్యూ అధికారులు
- 2007లోనే ఆస్తిమార్పిడి చేసి నట్లు నమోదు చేసిన వైనం
- 2015లో అదే ఆస్తిని యజమానికి కొడుకు పేరిట విరాసత్
- ఎవరేం చేస్తారనే ధీమాతో చేతివాటం
- ఆధారాలు తరచి చూస్తే వెలుగులోకి అనేక వాస్తవాలు

పరిశుభ్రతలో ఆర్టీసీ విఫలం

- పట్టణంలోని అంతర్గత రోడ్లు అధ్వానం
- గుంతలను గ్రానైట్ డస్ట్‌తో నింపిన నాయకులు
- ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం

20

వనపర్తి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ముందు సోమవారం ఎమ్మెల్యే చిన్నారెడ్డి మురుగు కాలువ పూడికతీత, ప్రజావైద్యశాల రోడ్డులోని గుంతలో గ్రానైట్ డస్ట్‌ను వేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఆయన పైవిధంగా స్పందించారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

మన నీళ్లకోసం మరో ఉద్యమం

- ఉమ్మడి జిల్లా ప్రజలు ఒకే గొంతుగా వినిపిద్దాం: రాఘవాచారి
- కేసీఆర్ కబంధహస్తాలనుంచి తెలంగాణను కాపాడుకుందాం: ఎమ్మెల్యే చిన్నారెడ్డి
- దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు అన్యాయం
- 28న జిల్లా కేంద్రంలో వేలమందితో ధర్నా చేద్దాం
- రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్యే చిన్నారెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

- వివరాలు 4లో..

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

● ఠాకూర్ నాయక్ సర్పంచు, దవాజీపల్లి



పాన్‌గల్: ప్రజా సమస్యలను పరిష్కరించటమే ధ్యేయంగా పనిచేస్తున్నామని సర్పంచు ఠాకూర్ నాయక్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

గ్రామంలో తాగునీటి పరిస్థితి ఎలా ఉంది....?

గతంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉండేది. వేసవిలో రైతు వ్యవసాయ బోర్లు లీజుకు తీసుకుని నీటి సౌకర్యం కల్పించాం. నేటికి లీజు బోర్లు కొనసాగుతున్నాయి.

గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తున్నారా..?

ప్రజలకు మౌలిక వసతులైన తాగు నీరు అందించడం, మురుగు కాల్వలు శుభ్రం చేయించడం వారికి కావాల్సినవి కల్పిస్తున్నాం.

పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టారు..?

ప్రతి కాలనీల్లో సీసీ రోడ్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, స్వచ్ఛభారత్, డంపింగ్ యార్డులు చేపట్టాం. స్వచ్ఛ పంచాయతీకి కృషి చేస్తున్నాం.

మరుగుదొడ్ల నిర్మాణాల పరిస్థితి ఎలా ఉంది..?

గ్రామంలో నేటికి 75శాతం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తయ్యింది. 100 శాతం లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

హరితహారం కార్యక్రమాన్ని ఏవిధంగా చేపడుతున్నారు..?

హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమై 100 శాతం లక్ష్యం చేరుకునేందుకు కృషి చేస్తున్నాం. ప్రతి మొక్కను కాపాడుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నాం.

వీఆర్‌ఏల హామీలను అమలు పర్చాలి

● సురేష్‌కుమార్, వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు

లీడర్ వాయిస్



పాన్‌గల్: తెలంగాణ ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలను అమలు పర్చాలి. వీఆర్‌ఏలకు గౌరవ వేతనం రూ. 6వేల నుంచి రూ. 15వేల 500లకు పెంచి 2001 ఇంక్రిమెంట్‌తో పాటు అర్హులైన వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలి. 30 శాతం డ్రైవర్లుగా, 20 శాతం అటెండర్లుగా, వీఆర్‌వోలుగా పదోన్నతులు కల్పిస్తామని ఇచ్చిన హామీ నేటికి అమలుకు నోచుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో కాలంగా పదోన్నతులకు నోచుకోక వెట్టిచాకిరి చేస్తూ అరకొర జీతంతో కుటుంబ పోషణ భారంగా మారింది. బంగారు తెలంగాణ కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న వీఆర్‌ఏలకు తెలంగాణ ప్రభుత్వం గౌరవ వేతనంతో పాటు పదోన్నతులు కల్పించాలి. జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.

మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

● డీపీఎం బాషానాయక్

వీపనగండ్ల: ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదుగాలని డీపీఎం బాషానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వీవోఏలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాలు సక్రమంగా నడిచే విధంగా చూడాలని, నడవని సంఘాలకు పునఃప్రారంభం అయ్యేలా చూడాల్సిన బాధ్యత వీవోఏపై ఉందన్నారు. స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణాలు వంద శాతం రికవరీ చేయించాలని తెలిపారు. స్త్రీ నిధి ద్వారా రుణాలు ఇప్పించేందుకు గ్రౌండింగ్ చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామసంఘాల నెల వారి సమావేశాలు తప్పక జరిపించి సంబంధించిన విషయాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలిపారు. కార్యక్రమంలో శకృనాయక్, మాసన్న, ఏపీఎం వెంకటేష్, వీవోఏలు పాల్గొన్నారు.



ఫోన్‌లో సినిమాలు, పాటలను రికార్డు చేస్తున్న సత్యం యాదవ్

ప్రభుత్వం ఉపాధి కల్పించాలి

- సత్యం యాదవ్, మొబైల్ షాపు నిర్వాహకుడు

మొబైల్ మెకానిజమ్ నేర్చుకోవడం వలన షాపును ఏర్పాటు చేసుకున్నాను. నేటి యువతకు అనుగుణంగా కొత్త కొత్త మోడల్స్ ఫోన్‌లను, ఫీచర్స్‌ను పరిచయం చేయడం జరుగుతున్నది. యువత ప్రధానంగా స్మార్ట్ ఫోన్‌లపై ఆధారపడుతున్నారు. ప్రభుత్వం తమలాంటి యువకులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి ఉపాధి పొందేందుకు యువతను ప్రోత్సహించాలి.

ఎలక్ట్రానిక్ రంగంవైపు మక్కువ



మొబైల్ ఫోన్లు రిపేరు చేస్తున్న సత్యం యాదవ్

● రాణిస్తున్న యువత....

● మొబైల్ షాపుతో ఉపాధి పొందుతున్న సత్యంయాదవ్

మదనాపురం: నేటి యువత ప్రస్తుత కాలంలో ఉపాధి కొరకు ఎలక్ట్రానిక్ రంగంవైపు మొగ్గుచూపుతున్నది. దానికి ప్రధాన కారణం యువత స్మార్ట్ ఫోన్‌లోనే ప్రపంచాన్ని చూస్తున్నారు. ఎక్కడ ఏ సంఘటన జరిగినా నిమిషాలలోనే ఫోన్‌లలో నెట్ ద్వారా తెలుసుకుంటున్నారు. దానికి అనుగుణంగానే ఉపాధి కొరకు కోడేరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన సత్యం యాదవ్ పాన్‌గల్ మండల కేంద్రంలో మొబైల్ షాపు పెట్టుకొని ఉపాధి పొందుతున్నాడు. ఉద్యోగం కొరకు ఎదురుచూడక షాపు మీదనే ఆధారపడుతున్నాడు. అదే విధంగా మొబైల్స్ రిపేర్ చేయడంతో పాటు అమ్మడం, నూతన మొబైల్ మోడల్ ఫోన్‌లను విక్రయిస్తూ పలు సినిమాలు, పాటలను రికార్డింగ్ చేస్తున్నాడు. తాను ఉపాధి పొందుతూ మరికొంత మంది యువకులకు ఉపాధి కల్పిస్తున్నాడు.

ఆధ్యాత్మికం

భక్తుల ఇలవేల్పు ఈదమ్మ దేవత

● ప్రతి ఏటా ఉత్సవాలు ● వేలాదిగా తరలివస్తున్న భక్తులు



ఆలయంలోని అమ్మవారి విగ్రహాలు

పాన్‌గల్: మండల కేంద్రంలో వెలసిన ఈదమ్మ తల్లి భక్తుల ఇలవేల్పుగా విరాజిల్లుతున్నది. నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలలో మొదటి రోజు షిడే రథోత్సవం, రెండో రోజు అమ్మవారికి బోనాలు, ఎడ్లబండ్ల ప్రదర్శన, అమ్మవారికి వాటితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర ఉత్సవాలకు వచ్చిన భక్తులు ఈదమ్మ తల్లికి బోనాలు, మొక్కులు చెల్లించుకుంటారు. ఈదమ్మ తల్లి ఆలయానికి దాదాపు 100 సంవత్సరాల చరిత్ర ఉంది. గ్రామానికి తూర్పుదిక్కున వెలసిన అమ్మవారికి పెద్దకొత్తపల్లి మండలం గ్రామస్తులు ఎదుర్కోలకు వచ్చి ఈదమ్మతల్లికి కొత్తబట్టలతో వడి బియ్యం నింపిందేకు ఏర్పాట్లపై చర్చింకుంటున్నారు. ఈదమ్మ తల్లి ఆలయం వెలసిన నాటి నుంచి శాలివాహనులు ఆలయ పూజారులుగా కొనసాగుతున్నారు. ఇప్పటికే 8 మంది పూజరులు ఈదమ్మతల్లికి నిత్యం ధూపదీప నైవేద్యాలు సమర్పించే జాతర చెల్లించు ఆలయ పూజారీ చేతుల మీదుగా అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి..

- నాగన్న, ఈదమ్మ ఆలయ పూజారి



ఈదమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి. భక్తుల ఇలవేల్పుగా కొలువుదీరిన ఈదమ్మ దేవత ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి. ప్రతి ఏటా ఉత్సవాల ఏర్పాట్లకు ప్రభుత్వం కృషి చేయాలి.



పాన్‌గల్‌లో వెలసిన ఈదమ్మ తల్లి ఆలయం

భూ'మాయ'


- చేతివాటం ప్రదర్శించిన ఆత్మకూరు తహసీల్ అధికారులు
- ఆస్తి అక్రమ రిజిస్ట్రేషన్.. రికార్డుల నుంచి తొలగింపు
- 2007లోనే ఆస్తిమార్పిడి చేసినట్లు నమోదు చేసిన వైనం

(ఆంధ్రజ్యోతి,వనపర్తి): ఆత్మకూరు మండలం, రేచింతల గ్రామ శివారులోని సర్వేనెంబర్ 18లో నాలుగు ఎకరాల 19గుంటల భూమి ఉంది. రెవెన్యూ రికార్డుల ప్రకారం 1974 నుంచి కొండ వెంకటయ్య పేరుతో ఉంది. అయితే ఆయన మరణానంతరం ఆయన కొడుకులైన కొండ నారాయణ, కొండరాములు, కొండ వెంకటయ్యలు 1983లో తమ పేరుతో విరాసత్ చేయించుకుని హక్కుదారులయ్యారు. ఈ సమయంలో బోయ బుడ్డన్న, చిన్నబాలయ్య, గట్టన్న అనే వ్యక్తులు సదరుభూమిలో కాస్తుదారులుగా ఉన్నారు. అయితే 1995లో జూరాల ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కాలువ కోసం ఈ సర్వే నెంబర్‌లో కొంతభూమిని ప్రభుత్వం సేకరించింది. అందుకు సంబంధించిన పరిహారాన్ని అసలు హక్కుదారులకు చెల్లించింది. ఈ సమయంలో కాస్తుదారులతో మాట్లాడుకుని తమ భూమికి సదరు కాస్తుదారులకు ఎలాంటి సంబంధం లేదని రాయించుకున్నారు. రెవెన్యూ అధికారులు కూడా దీన్ని ధ్రువీకరించి తర్వాత నమోదు చేసే అడంగల్/పహాణీల్లో కాస్తుదారుల పేర్లను పూర్తిగా తొలగించారు. అప్పటి నుంచి పట్టదారులే అనుభవదారులుగా మారారు. వెంకటయ్య ముగ్గురు కొడుకుల్లో ప్రస్తుతం స్వామి తప్పా మిగిలిన ఇద్దరు చనిపోయారు. అందులో ఒకరి కొడుకైన అనంతయ్య విరాసత్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆ సర్వేనెంబర్‌లో అతడి తండ్రివాటా ప్రకారం ఆత్మకూరు తహసీల్ అధికారులు విరాసత్ చేయించారు. మిగిలిన వారు కూడా విరాసత్ చేయించుకునే ప్రయత్నంలో ఉన్నారు.

మోసం జరిగిందిలా...


రెవెన్యూ అధికారులు ఈ తతంగంలో దొంగాట ఆడారు. ఆత్మకూరు తహసీల్ అధికారులు 2017 వరకూ ఆ ముగ్గురు కొడుకులు, వారి మనమలు ఆ భూమికి వారసులని గుర్తిస్తూ వచ్చారు. అందులో ఒకరికి 2015లో విరాసత్ కూడా చేయించారు. అయితే ఇప్పుడదే సర్వేనెంబర్ 18లో 2007నుంచే ఇతర వ్యక్తుల పేరుమీద పట్టా ఉన్నట్లు అధికారులు దొంగాట ఆడుతున్నారు. 2007లోనే ఆ పట్టా ఇతర వ్యక్తుల పేరుతో ఉన్నప్పుడు విరాసత్ ఎలా చేశారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. 1974 నుంచి ఇప్పటివరకు రెవెన్యూ రికార్డుల్లోనే అడంగల్/పహాణీలను ఒక్కసారి పరిశీలిస్తే రెవెన్యూ అధికారులు చేసిన మోసం ఇట్టే తెలిసిపోతుంది. ఏ మాత్రం అవగాహన ఉన్నా అధికారి ఇలాంటి పెద్ద తప్పులు చేయరనేది స్పష్టంగా అర్థమవుతుంది. మొత్తం 4.19 ఎకరాల భూమిని ఇతరుల పేరుపై కాసులకు కక్కుర్తి పడిన అధికారులు బదలాయించారు. ఇందు కోసం అడంగల్/పహాణీలను పూర్తిగా మార్చడంతోపాటు 2007 నుంచి వేరే వారి పేరుపై పట్టా ఉన్నట్లు అందులో ధ్రువీకరించారు. అయితే అదే భూమిని 2015లో అసలు వారసుడి పేరుపై ఎలా విరాసత్ చేశారో అంతుపట్టడం లేదు. అంతకుముందే తమ భూమికి సంబంధించిన అన్ని ఆధారాలను తహసీల్దార్ ధ్రువీకరణతో బాధితులు పొంది ఉన్నందున భూమాయ విషయం వెలుగులోకి వచ్చింది.

ఆధారం నెంబర్-2




ఇది 18వ సర్వేనెంబర్‌కు సంబంధించి చుట్టుపక్కల పట్టాదారుల సమక్షంలో మండల సర్వేయర్, తహసీల్దార్ ధ్రువీకరణతో ఈ సంవత్సరం మే నెలలో ఇచ్చిన టిపన్. పట్టాదారుల్లో ఒకరైన స్వామి టచ్ మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకోగా సర్వేయర్ ఇచ్చారు. దీని ప్రకారం 2007లోనే ఈ భూమి వేరే వ్యక్తుల పేరుతో పట్టా నమోదైతే స్వామి ఇచ్చిన దరఖాస్తుకు అధికారులు స్పందించనవసరం లేదు. ఎందు కంటే అప్పటికే ఆ భూమి ఆయనది కాదు కాబట్టి. అయితే అధికారులు మాత్రం సాక్షుల సమక్షంలో సర్వే నిర్వహించి టిపన్ ఇచ్చేశారు.

(ఆధారం నెంబర్-3)




ఇది కొండ అనంతయ్య పేరుతో ఉన్న పాస్‌బుక్ అంటే అసలు యజమాని ముగ్గురు కొడుకుల్లో ఒకరైన రాములు వారసుడు ఇతడు. తహసీల్ ప్రస్తుత లెక్కల ప్రకారం 18వ సర్వేనెంబర్‌లో అసలు యజమానులు కాకుండా వేరే ముగ్గురు 2007 నుంచే పట్టాదారులుగా ఉన్నారు. అయితే అదే సర్వేనెంబర్‌లో 2015 వరకు అనంతయ్యకు హక్కు ఉందని పాస్‌బుక్‌లో ఆత్మకూరు తహసీల్దార్‌లే ధ్రువీకరణ ఇచ్చారు. పట్టా వేరే వ్యక్తుల పేరుతో ఉంటే ఇతడికి వారసత్వంగా ఉన్నట్లు ఎలా చూపిస్తారు.

అధికారులు చూపిస్తున్న అడంగల్/పహాణీ



ఇది ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయంలో సర్వే నెంబర్ 18కి సంబంధించి పట్టాదారు/కాస్తుదారుకు సంబంధించిన అడంగల్/పహాణీ ప్రతీ. దీని ప్రకారం ఈ సర్వే నెంబర్‌లో 2007 నుంచి గొల్ల ఫకీరన్న, కర్రెన్న, చెన్నమ్మ, బాల్‌రాజులు పట్టాదారు/కాస్తుదారులుగా నమోదై ఉన్నారు. అంటే 2007 నుంచి భూమికి సంబంధించిన సర్వహక్కులు వీరికే చెందుతాయి. ఒకవేళ అధికారులు మ్యూటేషన్ చేయాలన్నా వీరి వారసులకే చేయాల్సి ఉంటుంది. వేరే ఇతరులకు చేసే అవకాశం ఉండదు.

ఆధారం నెంబర్: 1



ఇది అసలు భూమి యజమాని అయిన కొండ వెంకటయ్య మరణానంతరం అతడి కొడుకుల్లో ఒకరైన స్వామికి వారసత్వం ద్వారా 1.26 ఎకరాలు సంక్రమించినట్లు గత సంవత్సరం ఆగష్టు 1న ఆత్మకూరు తహసీల్దార్ ద్వారా మీసేవా నుంచి జారీ అయిన ఆర్ఓఆర్ పత్రం. పైన పేర్కొన్న విధంగా 2007లోనే 18 సర్వేనెంబర్‌లో ఇతరులకు పట్టా ఉంటే మళ్లీ అదే సర్వేనెంబర్‌లో స్వామికి వాటా ఉన్నట్లు ఆర్ఓఆర్ ద్వారా ధ్రువీకరించడం ఏమిటి? అనేది ఇప్పుడు తేలాల్సిన ప్రశ్న.

డీఎస్సీపై సందిగ్ధం

- సుప్రీం ఆదేశాలు అమలయ్యేనా..?
- జిల్లా వ్యాప్తంగా 205 ఖాళీలు

ఉపాధ్యాయ ఖాళీలు పూర్తిస్థాయిల్లో వారి నియామకం జరగకపోవడం విద్యావలంటీర్లుగా పనిచేస్తున్న వారు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండటంతో విద్యా బోధనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

వనపర్తి విద్యావిభాగం: ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో ప్రభుత్వం ఉపాధ్యాయ నియామక ప్రక్రియను వేగవంతం చేసే దిశగా చర్యలు చేపట్టకపోవడంతో నిరుద్యోగుల్లో అనుమనాలు వ్యక్తమవుతున్నాయి. సెప్టెంబర్ 11వ తేదీలోగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలంటూ తాజాగా సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. టెట్ పరీక్ష ఫలితాలు విడుదలైన నేపథ్యంలో ఉపాధ్యా య నియామక పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభు త్వం గతంలోను ఉపాధ్యాయ నియామకం కోసం నోటిఫికేషన్ వేస్తామంటూ పలుమార్లు ప్రకటించి ఆ తరువాత చేతులెత్తేయడం షరమమూలుగా మారింది. దీంతో టీటీసీ, బీఈడీ పూర్తైన అభ్యర్థుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. గత నెలలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలు ఈ నెల 4న విడుదల చేశారు. ఆగస్టు మొదటి వారంలోనే టీఆర్‌టీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న ప్రచారంతో టీటీసీ, బీఈడీ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థుల్లో వ్యక్తమైన సంతోషం కాస్తా నీరుగారిపోయింది.

అభ్యర్థుల్లో ఎదురుచూపులు

ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం ఎపుడు ప్రకటిస్తుందని అభ్యర్థుల్లో ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయ నియామక పరీక్ష నోటిఫికేషన్ జారీ చేయడానికి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ అడ్డంగా మారిందనే ప్రచారం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయ నియామకల నోటిఫికేషన్ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేస్తే గానీ ఈ విషయంలో అభ్యర్థుల్లో నెలకొన్న అనుమానాలు నివృత్తయ్యే అవకాశం లేదు. ప్రభుత్వం గతంలోను ఉపాధ్యాయ నియామకాల కోసం నోటిఫికేషన్ వేస్తామంటూ పలుమార్లు ప్రకటనలివ్వడం, ఆ తరువాత చేతులెత్తేయడం షరామాములుగా మారడంతో టీటీసీ, బీఈడీ పూర్తైనా అభ్యర్థుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఈసారైనా పరీక్ష నిర్వహిస్తారో లేక గతంలో మాదిరిగానే కాలాయపన చేస్తారో వేచి చూడాలి మరి.

చిగురిస్తున్న ఆశలు

సెప్టెంబర్ మొదటి వారంలోగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలన్న అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు ఏ మేరకు కార్యరూపం దాలల్చనున్నాయనేది ప్రశ్నార్థకంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చూస్తే ఇప్పటికీ 15 రోజుల గడువు మాత్రమే ఉంది. అయితే వనపర్తి జిల్లాకు అన్ని విభాగాల్లో కలిపి మొత్తం 205 పోస్టులు మంజూరయ్యే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో 285 విద్యావలంటీర్ల నియామకం చేపట్టారు. అయితే ఉపాధ్యాయ నియామకాలు పాత జిల్లాల ప్రకారం చేపడుతారా? కొత్త జిల్లాల్లో ఉన్న ఖాళీల ప్రకారం చేపడతారా అన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది.

ఉపాధ్యాయుల కొరత

ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పూర్తిస్థాయిల్లో అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు

నిరుద్యోగులపై వివక్షత



డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. టీటీసీ, బీఈడీ పూర్తి చేసుకుని డీఎస్సీ కోసం ఎదురు చూ స్తుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరి స్తోంది.

– భరత్‌చంద్ర, ఏబీవీపీ జిల్లా కన్వీనర్

త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది



జిల్లాలో సుమారుగా 205 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. ఈ నెల 23న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితో అన్ని జిల్లాల డీఈవోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశం అనంతరం కొత్త జిల్లా ప్రకారమా, పాత జిల్లా ప్రకారమా అనేది తెలుస్తోంది.

– సుశీంధర్‌రావు, జిల్లా విద్యాశాఖ అధికారి

మన నీళ్లకోసం మరో ఉద్యమం

- ఉమ్మడి జిల్లా ప్రజలు ఒకే గొంతుగా వినిపిద్దాం : రాఘవాచారి
- కేసీఆర్ కబంధహస్తాల నుంచి తెలంగాణను కాపాడుకుందాం : ఎమ్మెల్యే చిన్నారెడ్డి
- రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

వనపర్తిటౌన్: మన నీళ్ల కోసం నిర్వాసితుల కోసం ఉమ్మడి జిల్లాలో మరో ఉద్యమాన్ని చేద్దామని, అన్ని జిల్లాల ప్రజలు ఒకే గొంతుకగా వినిపించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే చిన్నారెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లాల కన్వీనర్ రాఘవాచారి, సీపీఎం జిల్లాకార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనX లో సోమవారం ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్‌కు ఎంపీగా పనిచేసి ఆర్‌డీఎస్, జూరాలకు జరుగుతున్న అన్యాయాన్ని గగ్గోలు పెట్టి ముఖ్యమంత్రి అయ్యాక మర్చిపోయారని విమర్శించారు. కృష్ణా నుంచి 3 వందల టీఎంసీల నీరు, గోదాముల నుంచి 7 వందల టీఎంసీల నీరే దిక్కు కాని కోటి ఎకరాలకు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. నీటి పారుదల ఎక్కువగా ఉన్న పాలమూరు ఏవిధంగా ఇస్తారని ప్రశ్నించారు. నీటిపారుదల ఎక్కువగా ఉన్న పాలమూరుకే నీటి కేటాయింపు తగ్గించి మోసం చేస్తున్నారని తెలంగాణ వచ్చి మూడేళ్లు అయినా న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే వెయ్యి కోట్ల కేటాయించి ఉంటే ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులు పూర్తై సాగునీరందేనన్నారు. శ్రీశైలం ముంపు నిర్వాసితులకు 98 జీవో ప్రకారంగా ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇదే విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడమన్నారు. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు విభాగాలుగా విభజించాలని కోరారు. నిర్వాసితుల కోసం భూమికి భూమి, ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఉమ్మడి జిల్లా భవిష్యత్తు కోసం అవినీతి అక్రమాలకు తావులేకుండా నిర్వాసితులందరికి న్యాయం జరిగేందుకు పోరాడుదామని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ భూసేకరణ చట్టం 2013నే అమలు పర్చాలని అన్నారు. గజ్వేల్‌లో భూ నిర్వాసితులకు ఒక రేటు ఇక్కడ ఒకరేటు ఇచ్చి వ్యత్యాసాలు చూపిస్తున్నారని మండి పడ్డారు. సీపీఐ కార్యదర్శి డీ. చంద్రయ్య, టీడీపీ జిల్లా కన్వీనర్ రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్‌బి. కృష్ణ, జేఏసీ కన్వీనర్ వేణుగోపాల్, మురళీధర్‌గుప్తా, ఎమ్మార్పీఎస్ నాయకులు కోళ్ల వెంకటేష్, జడ్పీటీసీ వెంకటయ్య, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు.

సాగునీటి సాధన కోసం 28న ధర్నా

- మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి

కల్వకుర్తిఅర్బన్: సాగునీటి సాధన కోసం కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించ నున్నట్లు జేఏసీ నేత, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం జేఏసీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అనంతరం ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి మాట్లాడుతూ.. హక్కుగా రావాల్సిన సాగునీటి సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ నెల 19 నుంచి 27వరకు కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి 28న ఆర్డీఓ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం వినతి పత్రం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు సాగు నీరు తరలించేందుకు ఇతర మార్గాలు ఉన్నప్పటికీ నార్లపూర్ రిజర్వాయర్ నుంచి నీరు తరలించేందుకు ఎందుకు ఆలోచిస్తుందని ప్రశ్నించారు. కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న పూర్వపు పాలమూరు జిల్లాకు హక్కుగా రావాల్సిన నీటిని ప్రభుత్వం అందించాలని ఆయన కోరారు. ఆగస్టు 28న ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు బాలస్వామిగౌడ్, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, వెంకటయ్య, జంగయ్యగౌడ్, విష్ణు, బ్రహ్మం, పలువురు నాయకులు ఉన్నారు.

మండల సమావేశంలో నాయకుల వాగ్వాదం

- ట్రాన్స్‌కో ఏఈపై సభ్యుల ఆగ్రహం
- ఏమి చెప్పలేక పాయిన ఎంపీపీ



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ గుంత మౌనిక

కొత్తకోట: మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశంలో నూతన సంప్రాదాయం నెలకొనడంతో సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో ఎంపీపీ గుంత మౌనిక అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించగా జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ పీజే. బాబు, మదనాపురం మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ, సీడీసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. మండల పరిషత్ చరిత్రలో ఏన్నాడు లేని విధంగా అధికార పార్టీ సభ్యుడు ప్రశ్నిస్తే అదే పార్టీకి చెందిన మరో సభ్యుడు ఎదురు ప్రశ్నించడంతో వాగ్వివాదం నెలకొంది. విద్యుతX స్తంభాలు, తీగలు, ఇతర సామగ్రి అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నావని నాటెల్లి సర్పంచు ఎద్దుల నాగేష్, బీసుపల్లి నాయుడు ఏఈ రామకృష్ణను ప్రశ్నించారు. అదే సందర్భంలో అజ్జకోలు సర్పంచు విజయేందర్‌రెడ్డి ప్రతి సమావేశంలో సమాధానం చెప్పి తప్పించుకోవడం తప్ప సమస్యలను పరిష్కరించడం లేదంటు నిలదీశారు. దీంతో సింగల్ విండో చైర్మన్ సురేంద్రనాథ్ రెడ్డి సర్పంచులు గ్రామాల్లో అక్రమ విద్యుత్ కనెక్షన్స్ తొలగించాలని ఎదురు ప్రశ్నించారు. దీంతో సర్పంచులకు విండో చైర్మన్‌ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం అజ్జకోలు ఎంపీటీసీ కృష్ణయ్య యాదవ్ ఆసుపత్రుల్లో పాము కాటు మందులు లేక పోవడంతో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు మృతి చెందారని మాట్లాడుతుండగానే రామకృష్ణపూర్ సింగల్ విండో చైర్మన్ గిన్నె శ్రీనివాస్‌రెడ్డి అడ్డుతగిలారు. కృష్ణయ్యకు మద్దతుగా ఎంపీటీసీలు తిరుపతయ్య, బాబు రెడ్డి, సుదర్శన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో వాగ్వాదం చేశారు. మాటల యుద్ధం ఎక్కువ కావడంతో కొత్తకోట సర్పంచు చెన్న కేశవరెడ్డి అందరిని శాంతింపజేశారు. శంకరసముద్ర ఎడమ కాలువకు సాగు నీరు అందించాలని వైస్ ఎంపీపీ బాలరాజు సభ దృష్టికి తేగా సర్పంచు చెన్నకేశవరెడ్డి కలెక్టర్, తహసీల్దార్లకు ఫిర్యాదులు చేస్తే నీళ్లు వస్తాయా అనడంతో కొంత సేపు మాటల యుద్ధం సాగింది. సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకొనుటకు కలెక్టర్‌కు నివేధిక పంపాలని తీర్మానం చేశారు. హాజరైన సభ్యులు, అధికారులు మాత్రం అధిపత్య పోరు కోసం నాయకుల వాగ్వాదం చేసుకుంటున్నారని గుసగుసలు వినిపించాయి. సమావేశంలో ఎంపీడీవో సుదర్శన్, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మికాంత్, ఎంపీటీసీలు జయంతి, సంజీవులు, మన్నెమ్మ, సుజాత, కొండమ్మ, సత్యమ్మ, కో ఆప్షన్ సభ్యుడు గని, సర్పంచులు రాజేశ్వరమ్మ, సుమిత్ర, సునిత, పుష్పలత, మాసన్న, చంద్రకళ, శాంతన్న తదితరులు ఉన్నారు.

ఆటా అవార్డుకు ఎంపికైన శివ

కల్వకుర్తిఅర్బన్: కల్వకుర్తి పట్టణంలోని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ ఆటా ఇండియా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆటా జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు నుంచి ఎంపికైనట్లు ఆహ్వానం అందింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్న శివకుమార్ అక్టోబర్ 8న భద్రచాలంలో జరిగే కార్యక్రమంలో అవార్డును తీసుకోనున్నారు. అవార్డు దక్కడం పట్ల సంఘం సభ్యులు శివను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి ఏపీఓపై ఫిర్యాదు

ఇటిక్యాలరూరల్ : మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీఓ రామమహేశ్వర్‌రెడ్డికి ఉపాధి ఏపిఓ కరుణశ్రీ పై ధర్మవరం గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. తమ పొలంలో రెండు నెలల క్రితం టేకు మొక్కలు నాటిన వేతనాల కోసం ఏపీఓను సంప్రదించగా ఆమె నిర్లక్ష్య సమాధానం ఇచ్చిందని పైగా కలెక్టర్‌కు కూడా చెప్పుకోవంటూ హెచ్చరించిందని రైతులకు నిర్లక్ష్య సమాధానం ఇస్తున్న ఏపీఓ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీఓ వివరణ కోరగా ఏపీఓతో మాట్లాడి బిల్లులు వచ్చే విధంగా చూస్తామని తెలిపారు.

ఆడ పిల్లలను సంరక్షిద్దాం

- బేటీ బచావో - బేటీ పడావో రాష్ట్ర చైర్‌పర్సన్ విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

కొత్తకోట: దేశంలో పుట్టిన ఆడ పిల్లలందరిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని బేటీ బచావో - బేటీ పడావో రాష్ట్ర చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. కొత్తకోటకు ఆకస్మికంగా వచ్చి సోమవారం బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి గృహంలో జాతీయ దళిత మోర్చ నాయకులురాలు రజీని రెడ్డి, కార్యవర్గ సభ్యుడు రాజవర్ధన్ రెడ్డితో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వాల హయాంలో అమ్మాయి కుటుంబానికి భారంగా ఉంటుందని కొందరు అమ్ముకుంటే, మరికొందరు భ్రూణహత్యలు చేసేవారన్నారు. అలాంటి పరిస్థితి ఇక ఉండోద్దని ప్రధాని నరేంద్రమోదీ గర్భిణుల కోసం ప్రత్యేకంగా సుకన్య సంవృద్ధి యోజన పథకం ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాట వరుసకైనా కేంద్రం నిధులు ఇస్తుందని చెప్పకుండానే కేసీఆర్ కిట్ పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లకు రూ. 43 వేల కోట్లు మంజూరు చేయగా ఎక్కడకూ డా ప్రధాని పేరు చెప్పకుండా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశా రు. అంగనX వాడీ పిల్లలకు, కిషోర బాలికలకు ఇచ్చే పౌష్టికాహారం నేడు టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కనబడకపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 105 పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాధ్యత కార్యకర్తలపై ఉందని వివరించారు. వనపర్తి జిల్లా కన్వీనర్ పబ్బ నరేందర్‌గౌడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగభూషణ్ గౌడు, బుడ్డన్న, కొత్తకోట, మదనాపురం మండలాల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మాధవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి సురేష్, వనపర్తి శ్రీనువాస్ రెడ్డి, శ్రీనువాసాచారి, ప్రవీణ్ కుమార్, మన్నెం యాదవ్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

వసతి గృహం పరిశీలన



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారి

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట గ్రామంలోని బీసీ వసతి గృహాన్ని సోమవారం జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీరాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వసతి గృహంలో మౌళిక వసతులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని, రాత్రి వేళల్లో మరుగుదొడ్డికి వెళ్లాల్సి వస్తే.. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అధికారి శ్రీరాములుకు తెలిపారు. వసతి గృహానికి ప్రహరి లేదని, రాత్రి వేళ ల్లో భయం భయంగా ఉంటుందని విద్యార్థులు అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారి తనిఖీ సమయంలో వార్డెన్ కృష్ణమాచారి లేకపోవడం పట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. అధికారి వెంట వీఆర్‌ఓ మురళీ, వసతి గృహ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గిన్నీస్ బుక్ రికార్డు కోసం సైకిల్ యాత్ర

వనపర్తిఅర్బన్: హైదరాబాద్‌కు చెందిన సందీప్ గిన్నీస్ బుక్ రికార్డు కోసం సైకిల్ యాత్ర చేపట్టారు. అందులో భాగంగా సోమవారం సాయంత్రం వనపర్తికి చేరుకున్నారు. గతంలో 15000 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టిన గిన్నీస్ బుక్ రికార్డును బద్దలుకొట్టేందుకు తాను సైకిల్ యాత్ర చేపటినట్లు తెలిపారు. ఇప్పటికే 13వేల 400 కిలోమీటర్లు పూర్తి చేశానని తొందరలోనే దాన్ని అధిగమిస్తానని అన్నారు. 29 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలు చుట్టి వచ్చానని ఇంకా రెండు రాష్ట్రాల్లో రికార్డును అధిగమిస్తానని తెలిపారు. సందీప్‌ను వికాస తరంగణి బృందం వారు వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కురుమూర్తి, శిల్పారెడ్డి, వంశీధర్‌రెడ్డి, ప్రమీళమ్మ, ఎంపీడీవో సుజాత ఉన్నారు.

సమయానికి బస్సు నడిపించాలని వినతి



డీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వీపనగండ్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయానికి బస్సులు నడిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందించారు. కల్వరాల, పుల్గర్‌చర్ల గ్రామాలకు చెందిన 50 మంది కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. సాయంత్రం 4:15 గంటలకు ఉన్న సంపత్రావుపల్లి బస్సును 5:30 నిమిషాలను మళ్లించటం వల్ల ఇబ్బందులకు గురవుతున్నాం. పాత సమయానికి బస్సును నడిపించి ఇబ్బందులు కల్గించకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, ఆది, నరేష్, నవీన్ ఉన్నారు.

విద్యార్థులకు బహుమతి ప్రదానం

పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2016-17 సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వెంగళాయపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్‌యాదవ్, అలివేల దంపతులు విద్యార్థులకు మొదటి బహుమతికి రూ.1000 నగదుతో పాటు మెమోంటో, ద్వితీయ బహుమతి రూ.500లతో పాటు మెమోంటోలను అందజేశారు. వాకి తల్లిదండ్రులు కిష్టయ్య, బుడ్డమ్మల జ్ఞాపకార్థం విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి: ఎస్సై సునీల్

పాన్‌గల్: మండలంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీసు నిబంధనలు పాటించి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఉత్సవాలు నిర్వహించే వారు స్థానిక పోలీసుస్టేషన్‌లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇరుకైన రోడ్లలో విగ్రహాలను ఏర్పాటు చేసి రాకపోకలకు అంతరాయం కల్పించరాదన్నారు. నిమజ్జన ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదన్నారు. నిమజ్జన సమయంలో వాహన డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. అలా నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలీసు నిబంధనలు పాటించి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ నిరంజన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేయాలి

వీపనగండ్ల: నాయీ బ్రాహ్మణులు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు సంగినేనిపల్లి, కాశన్న కార్యదర్శి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల సంఘం సమావేశం నిర్వహించారు. నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. 50 సంవత్సరాలుపైబడిన వారికి రూ.2వేల పింఛన్ ఇవ్వాలని, అందరికి డబుల్ బెడ్‌రూం వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, రాముడు, నారాయణ, శ్యామ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

ఖిలాఫత్ దివాస్‌ను విజయవంతం చేయండి

వనపర్తి విద్యావిభాగం: టీఎస్‌పీఎస్ఈఏ జిల్లా శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి ఖిలాఫత్ దివాస్‌ను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునఃరుద్దరించుట, గ్రాట్యూటీ, పెన్షన్ , కమ్యూటేషన్ లేకపోవటం వలన మేధావి వర్గం ప్రభుత్వ రంగంలో సేవ చేయుటానికి రాకుండా ప్రైవేటు రంగంవైపు చూస్తున్నారని అన్నారు. దీని వలన రాష్ట్రానికి, భావితరాలకు ఎంతో నష్టమని ప్రభుత్వరంగంలోకి మేధావులురావడానికి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాని పునఃరుద్దరించాలని కోరారు.

ప్రమాదపుటంచున విద్యార్థులు

● సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్



జాతీయ రహదారిపై నిల్చున్న విద్యార్థులు

పెబ్బేరు: మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ మాడల్ స్కూల్ విద్యార్థులు ప్రమాదం అంచున ఉన్నారు. మండల కేంద్రానికి కిలోమీటర్ దూరంలో జూరాల ప్రభుత్వ భూమిలో మాడల్ స్కూల్ నిర్మాణం చేపట్టారు. అయితే మండల కేంద్రానికి కుడివైపున పాఠశాల ఉండటం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్ళాలంటే రోడ్డు దాటి నిబంధనలకు విరుద్ధంగా రాంగ్ రూట్‌లో పాఠశాలకు వెళ్తున్నారు. వాస్తవానికి పాఠశాల సమీపంలో యూటర్న్ ఉండాలి. కానీ అది లేకపోవడం వల్ల తోమాలపల్లి గ్రామ స్టేజీ నుంచి యూటర్న్ చేసుకొని రావాలి. దీంతో మండల కేంద్రానికి 4 కిలోమీటర్ల దూరం అవుతుంది. అందుకు విద్యార్థులు హరినాథ్ రైస్‌మిల్లు వద్ద కుడివైపు వెళ్తు ప్రమాదాలకు గురవుతున్నారు. మాడల్ స్కూల్‌తో పాటు మోటరు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంకు వెళ్ళే వారు, మహిళ పాలిటెక్నిక్ భవనం నిర్మాణం జరుగుతుండడంతో వారు ఇలానే వెళ్తున్నారు. దీనివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

సర్వీస్‌రోడ్డు ఏర్పాటు చేయాలి



పాఠశాలకు వెళ్ళే కుడివైపున సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి. రోడ్డు లేకపోవడం వల్ల నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్నాం. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయం భయంగా ఉంది. వెంటనే అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి.

● ప్రవీణ్‌గౌడ్, విద్యార్థి మాడల్ స్కూల్

రోడ్డు దాటడానికి ఇబ్బందిగా ఉంది



జాతీయ రహదారిపై వాహనాలు వేగంగా వస్తున్నాయి. దీనివల్ల రోడ్డు దాటడానికి చాలా ఇబ్బందిగా ఉంది. ఎప్పుడు రోడ్డు ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. ట్రాక్ పార్కింగ్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేయండి.

● మమత, మాడల్ స్కూల్ విద్యార్థి

శశాన వాటికలను పట్టించుకోని పాలకులు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకురాలు

పాన్‌గల్: మండలంలోని పలు గ్రామాలలో శశాన వాటికలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేతేపల్లి గ్రామంలో స్మశాన వాటికలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. శవాలను పూడ్చేందుకు ఆరు అడుగుల స్థలం, వసతులు లేక ప్రజలు నానాకష్టాలు పడుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాల్లో స్మశాన వాటికల ఇబ్బందులు తొలగించాలని పలు దఫాలుగా ఆదేశించినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్మశాన వాటికల విషయంలో అధికారులకు, బాధ్యత గల ప్రజాప్రతినిధులకు, అధికార పార్టీ నాయకులకు చలనం లేదన్నారు. సుమారు 7,500ల జనాభా కలిగిన కేతేపల్లి గ్రామ ప్రజలకు స్థలం లేదన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఎన్నోమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామ్, అంజి, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలి...

పెబ్బేరు: మండలంలోని అన్ని గ్రామాలలో స్మశాన వాటికకు స్థలాలను కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసింది. ప్రభుత్వ భూములు కబ్జా చేశారని వాటిని గుర్తించి వెంటనే స్మశాన వాటికలకు స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయ్యవారిపల్లి, జనుంపల్లి, సూగూరు, యాపర్ల, తిప్పాయిపల్లి, రంగాపురం, రాంపురం గ్రామాలలో చాలా ఇబ్బందిగా ఉందని వివరించారు. కార్యక్రమంలో జయరాం, బాలయ్య తదితరులు ఉన్నారు.

వ్యాధి నివారణకే మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్

పాన్‌గల్: మీజిల్స్ రుబెల్లా వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కదిరెపాడు, దావుద్‌ఖాన్‌పల్లి గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో నాల్గవ రోజు టీకాలు వేశారు. దావూద్‌ఖాన్ ప్రాథమిక పాఠశాలలో ఏఎన్ఎంలు సుధారాణి, శైలజలు విద్యార్థులకు టీకాలు వేశారు. 15 సంవత్సరాలలోపు విద్యార్థులు టీకాలు వేయించుకోవాలని, వచ్చే 25వ తేది వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాంచంద్రయ్య, హెచ్ఎం మద్దిలేటి, ఏఎన్ఎంలు సుమిత్ర, శోభ, సునీత, సుధారాణి, శైలజ, కార్యకర్త నాగేశ్వరమ్మ, ఆశ కార్యకర్తలు జయమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.




విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

సినిమా సమాచారం

వెంకటేశ్వర : లై

పెబ్బేరులో కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	50	పచ్చిమిర్చి	40
కాకరకాయ	20	ఉల్లిగడ్డ	15
ఆలుగడ్డ	20	బెండకాయ	20
క్యారెట్	30	క్యాబేజీ	20
బీట్‌రూట్	30	దొండకాయ	20
చెవులకాయ	20	బీరకాయ	20
వంకాయ	20	బీన్స్	30

పెబ్బేర్ మండల సమాచారం

తహసీల్దార్	- 9000101524
ఎంపీడీవో	- 8008901097
ఎంఈవో	- 9494307326
వ్యవసాయాధికారి	- 7288894329
పీఆర్ఏఈ	- 9440395245
ఏపీఎం	- 8790990705
ఎస్సై	- 9440795729
విద్యుత్ ఏఈ	- 9440813500
పశువైద్యాధికారి	- 7702771478
ఈజీఎస్ పీవో	- 7095504747
ట్రాన్స్‌కో ఏఈ	- 9440813500
పెబ్బేరుసబ్‌స్టేషన్	- 7382605884

ఇంటర్వ్యూ

గొర్రెల కాపారులకు సబ్సిడీ గొర్రెల పంపిణీ

● డా. మల్లేష్, పశువైద్యాధికారి, పెబ్బేరు



పెబ్బేరు: మండలాలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ గొర్రెల పథకం ద్వారా కాపారులకు పంపిణీ చేయడం జరుగుతుందని పశువైద్యాధికారి డా. మల్లేష్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఎన్ని యూనిట్లను ఎంపిక చేశారు..? ఎంత మందికి పంపిణీ చేశారు..?

మండలంలో 1252 యూనిట్లు ఎంపిక చేయడం జరిగింది. అత్యధికంగా సూగూరు గ్రామంలో 182 యూనిట్లకు 182 యూనిట్ల పంపిణీ చేయడం జరిగింది.

మిగతా గ్రామాల పరిస్థితి ఏంటి..?

మొదటి దశలో ఎంపికైన యూనిట్లను ఏడాదిలోగా పంపిణీ చేస్తాం. రెండవ దశ యూనిట్లను వచ్చే ఏడాదిలో పూర్తి చేస్తాం.

వర్షకాలంలో పశువులకు, గొర్రెలకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

వర్షకాలంలో ముందస్తుగా గాలికుంటు వ్యాధి సోక కుండా నివారణ కోసం టీకాలు ఇచ్చాం.

పశుగ్రాసం కోసం ఏమైన పథకాలు ఉన్నాయా..?

పశువుల, గొర్రెల పశుగ్రాసం పెంపకానికి సబ్సిడీ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి. రైతులు కార్యాలయంలో సంప్రదించాలి.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ గ్రామంలో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

కొత్తకోట	9948448441
ఆత్మకూర్	9490585256
మదనాపురం	9849625233
అమరచింత	9908208402
పెద్దమందడి	9704048031

కూరగాయల మార్కెట్ కోసం ధర్నా


వినతి పత్రం ఇస్తున్న కూరగాయాల వ్యాపారులు

ఆత్మకూర్: మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూరగాయల వ్యాపారులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కూరగాయల మార్కెట్ లేని కారణంగా రోడ్డులపైనే కూరగాయలు విక్రయించుకొనే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపుల ఎండకు వానకు తడుస్తూ రోగాల బారిన పడుతూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఈ మధ్యనే గాంధీచౌక్ నుంచి అమరచింత వైపు వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు వేసిరోడ్డుకు ఇరువైపుల కనీసం మొర్రం వేయకుండా వదిలివేయడంతో వర్షం నీరు, డ్రైనేజీ నీటిలో కూరగాయలు కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి మూడు ఎకరాల స్థలంలో తమకు కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తోటరవి, రఘు, హేమలత, వెంకటేష్, రాములు, రఘు, శాంతమ్మ, సరోజా, తిరుపతమ్మ, దేవమ్మ, కోట్లలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్ఐ ఆధ్వర్యంలో శాంతి సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ సత్యనారాయణ

అమరచింత: వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగాజరుపుకోవాలని ఎస్ఐ సత్యనారాయణరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులకు, యువకులకు సూచించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీసుస్టేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులను, యువకులను సమావేశపరిచి వారికి సూచిస్తూ జనసందడి ఎక్కువగా ప్రదేశాలలో విగ్రహ ప్రతిష్టాపన చేయరాదనివిద్యుత్ అధికారులను సంప్రదించిన అనంతరం విద్యుత్ వినియోగించుకోవాలని అదే విధంగా చర్చీ, మసీదుల ముందు భాజాభజంత్రీలతో ఊరేగింపులు చేయరాదని, నిమజ్జనం సమయంలో డీజే సౌండ్స్ అనుమతించబడదు. కావున భక్తిశ్రద్దలతో వినాయక చవితి, నిమజ్జనాలను ముగించేలా గ్రామాలలోని యువకులకు తెలియజేయాలని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దత్తాద్రి, హెడ్కానిస్టేబుల్ జమీరుద్దీన్, పట్టణ సర్పంచు వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్ట అధ్యక్షులు గోపి, వివిధ గ్రామాల సర్పంచులు ఉన్నారు.

కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కారం


విద్యార్థిని సత్కరించిన ప్రిన్సిపాల్ కృష్ణవేణి

కొత్తకోట: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం ఉపాధ్యాయులు సత్కరించారు. కొత్తకోట ప్యూపిల్స్ స్కూల్ విద్యార్థి వినయ్ రెడ్డి (8వ తరగతి) జడ్చర్ల పట్టణంలో జరిగిన కరాటే కుంగ్‌ఫూ చాంపియన్ షిప్ - 2017 టోర్నమెంట్‌లో పాల్గొని ప్రథమ స్థాయిలో గెలుపొంది బంగారు పతకం అందుకున్నారు. పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి బంగారు పతకం సాధించిన వినయ్ రెడ్డిని సరళా ఎడ్యూకేషనల్ సోసైటి చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అలాగే టైగర్ బ్రూస్‌లీ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే క్లబ్ విద్యార్థులు విజయ్ భాస్కర్, సంతోష్, రాఘవేంద్ర, శ్రీహరి నాయక్ బంగారు పతకాలు, సాయివాణి, శ్రీవల్లి, స్వాన్య, కృష్ణ మనోహర్, శివకృష్ణ, గణేష్, లక్ష్మి, ప్రసాద్ వెండి పతకాలు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను మాస్టర్లు శివ యాదవ్, శ్రీకాంత్, అరవిందాచారి, శ్రీను అభినందించారు.

పాలమూరు నీటివాటాను తరలిస్తే ఉద్యమం

● ఉమా మహేశ్వర్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వర్‌రెడ్డి

మదనాపురం: పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తే ప్రజా ఉద్యమం చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి ప్రాజెక్టు నీటిని తరలించే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ప్రతి ఎకరాకు నీళ్ల కోసం ప్రజా సంఘాలు, ప్రతి పక్ష పార్టీ, ప్రజాస్వామివేదిక ఆధ్వర్యంలో 14 నియోజకవర్గాలలో 28వ తేదిన ధర్నాల కార్యక్రమం ఉంటుందని, ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ సుక్క మహేష్, విజయేందర్‌రెడ్డి, రాంచంద్రయ్య, వెంకటయ్య, ఆవుల రాఘవేంద్ర,శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరుకు పంట సాగు శిక్షణకు వెళ్లిన రైతులు



శిక్షణకు వెళ్తున్న చెరుకు రైతులు

కొత్తకోట: మండలంలోని కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు పంటను సరఫరా చేసే ఉమ్మడి జిల్లాలోని రైతులు పూణేలో రెండు రోజుల పాటు జరుగుతున్న సాంకేతిక శిక్షణ తరగతులకు సోమవారం వెళ్ళారు. నెదర్లాండ్ దేశానికి చెందిన స్వచ్ఛంద సంస్థ సోలిదారిడాడ్, కృష్ణవేణి ఫ్యాక్టరీల యజమాన్యం రైతులను తీసుకెళ్లింది, వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్దతులు, వంగడాలు, తక్కువ పెటుబడి, అధిక దిగుబడులు తదితరఅంశాలపై శిక్షణ ఉంటుందని చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శిక్షణకు వెళ్ళిన వారిలో రైతులు సత్యంబాబు, ప్రకాష్ రెడ్డి, విజయ రాములు, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

'రూబెల్లా తట్టు టీకాలు తప్పనిసరి'


విద్యార్థులకు రూబెల్లా తట్టు గురించి వివరిస్తున్న దృశ్యం

అమరచింత: రూబెల్లా తట్టు వంటి వ్యాధుల సోకకుండా తమ పిల్లలకు టీకాలు వేయించాలని చిన్నకడుమూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శ్రీహరికృష్ణ అన్నారు. సోమవారం ప్రాథమిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు రూబెల్లా తట్టు నివారన టీకాలు వేయించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశవర్కర్లు ఉపాధ్యాయులు ఉన్నారు.

మదనాపురం: బాలబాలికలకు ముందస్తుగా టీకాలు వేయడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆరోగ్య కేంద్రం విస్తీర్ణాధికారి రవీందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తపత్తి, దుప్పల్లి, తిర్మలాయపల్లి, నెల్విడి పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేశామని తెలిపారు. మండలంలో 812 విద్యార్థులకు టీకాలు వేశామని అన్నారు.

'ఆశాల హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చాలి'

కొత్తకోట: ఆశాలకు రూ.6 వేల వేతన హామీని సీఎం అమలు చేయాలంటూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ప్రగతి భవన్‌లో సీఎం హామీ ఇచ్చి మూడు నెలలు గడుస్తున్న అచరణకు నోచుకోకపోవడం దురదృష్టకరమని సీఐటీయూ జిల్లా నాయకుడు నిక్సన్ పేర్కొన్నారు. అలాగే అర్హులైన ఆశాలను ఏఎన్ఎంగా పదోన్నతి కల్పించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆశ కార్యకర్తలు భాగ్య, మంజుల, అనుసూయ, సుజాత, కళావతి, ఉష తదితరులు ఉన్నారు.

చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

గోపాల్‌పేట: చిరంజీవి 62వ జన్మదినం సందర్భంగా చిరంజీవి అభిమానులు సోమవారం మండల కేంద్రంలోజన్మదిన వేడుకలు ఘనంగా జుపుకున్నారు. కేకును కట్ చేసి అనంతరం ఆసుపత్రి రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచు బాలరాజు, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, అభిమానులు గడ్డంనాగరాజు, నర్సింహ్మారాజు, కురుమూర్తి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



పరమేశ్వరి: ఫిదా
భవాని : జయదేవ్
శ్రీదేవి : మాయమాల్

ఆత్మకూర్
హైటెక్: ఫిదా

మదనాపురం కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	60	వంకాయ	40
కాకరకాయ	60	పచ్చిమిర్చి	80
ఆలుగడ్డ	30	ఉల్లిగడ్డ	16
క్యారెట్	80	బెండకాయ	40
బీన్స్	80	క్యాబేజి	40
బీట్‌రూట్	60	దొండకాయ	40
చెవులకాయ	50	బీరకాయ	60

మదనాపురం మండలాధికారులు

తహసీల్దార్	9100904738
గిర్దావర్	9848464658
ప్రభుత్వ వైద్యశాధికారి	9703810854
పశువైద్యాధికారి	7702771305
ఎస్సై	9652075545
రైల్వే స్టేషన్	08545-224147
ఎంపీడీవో	8008901095
వ్యవసాయాధికారి	7288894323
సీఐ	9440795737
ఏఈ పంచాయతీరాజ్	9440786555
ఏఈ విద్యుత్	9440813499

'అంగనx వాడీ కార్యకర్త నియామకాన్ని నిలిపివేయాలి'

ఆత్మకూర్: మండల పరిధిలోని జూరాల గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు గుట్టుచప్పుడు కాకుండా నియమించిన అంగన్‌వాడీ కార్యకర్త నియామకాన్ని తక్షణమే నిలిపివేయాలని గ్రామానికి చెందిన తిరుపతయ్యగౌడ్, చిన్ననర్సింహ్మ, రవికుమార్‌శెట్టి, పరమేష్‌లు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో కోరారు. బీసీ అంగన్‌వాడీ సెంటర్ కోసం 2013 నవంబర్‌లో, 2015 ఫిబ్రవరిలో కార్యకర్త, ఆయా పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ రెండుసార్లు వేశారు. దరఖాస్తు చేసుకున్న ఎవరిని అధికారులు ఎంపిక చేయలేదు. తీరా గత రెండు రోజుల కిందట ఎవరికి తెలియకుండానే ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రంలో పని చేసే ఆయాకు బీసీ అంగన్‌వాడీ కార్యకర్తగా నిబంధనలకు విరుద్ధంగా అధికారులు నియామక పత్రం ఇచ్చారని వారు ఆరోపించారు. తక్షణమే ఆ నియామకాన్ని నిలిపివేయకుంటే జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

ప్రజావాణికి హాజరు కాని అధికారులు

అమరచింత: ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు వివిధ శాఖల అధికారులు ప్రతి సోమవారం ప్రజావాణికి కార్యక్రమానికి హాజరుకావాలి. కానీ మండలంలో మాత్రం ప్రభుత్వం అధికారులు ప్రభుత్వ ఆదేశాలను సైతం లెక్క చేయకుండా ప్రజావాణికి రావడం లేదు. సోమవారం ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలు అధికారులు రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అను కూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అను కూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికే షన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలు వైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబ డులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారా లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజ కీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుం టారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్న నలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహ రించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పద వులు అందుకుంటారు.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దు బాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసు కుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తు వులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగ స్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధి స్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసం బంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జూరాల డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు

సాగునీటి నిలిపివేత

- అడ్డుకొనేందుకు రైతుల యత్నం
- వారబందీగా విడుదల

చేస్తామంటున్న అధికారులు



అధికారులతో వాదిస్తున్న రైతులు

ఆత్మకూర్: ఖరీఫ్ సాగుకు ఆదిలోనే ఆటంకం ఎదురైంది. రైతు ఇప్పుడిప్పుడే నారుమళ్ల పూర్తి చేసుకొని వరినాట్లు పెడుతుంటే జూరాల ప్రాజెక్టు అధికారులు సోమవారం వారికి షాక్ ఇచ్చారు. ప్రధాన ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ 0.1 నుంచి రామన్‌పాడు రిజర్వాయర్ వరకు ఉన్న డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సాగునీరు నిలిపివేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుటాహుటిన ఎగువ నుంచి ప్రాజెక్టుకు నీరు రావడం లేదని ఎడమ కాలువ అనుసంధానంగా ఉన్న డిస్ట్రిబ్యూ టరీ కాలువలకు నిలిపివేశారు. డీ -1, డీ -2, డీ -3, డీ- 4, డీ-5, డీ -6, డీ - 7 డిస్ట్రిబ్యూటరీ కాలు వతోపాటు డీపీ1, డీపీ2, డీపీ3 కాలువలకు సాగు నీరు నిలిపివేయడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.

అడ్డుకొనే ప్రయత్నం చేసిన రైతులు

జూరాల ప్రాజెక్టు అధికారులు ప్రధాన ఎడమ కాలువకు అనుసంధానంగా ఉన్న కాలువలకు సా గునీరు నిలిపివేస్తుండగా మూలమళ్ల, నందిమళ్ల గ్రామాల వద్ద ఉన్న రైతులు అధికారులతో వాగ్వా దానికి దిగారు. ఇప్పుడే పైర్లు వేసుకుంటున్నాం. అంతలోనే సాగునీరు నిలిపివేస్తే ఎలా అని అడ్డు కొనే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

అధికారుల తీరుపై రైతుల మండిపాటు

జూరాల ప్రాజెక్టులో నీరు తగ్గినప్పుడు ప్రధాన ఎడమ కాలువ ద్వారా దిగువకు పోకుండా తగ్గిం చాలని కానీ అనుసంధాన డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా సాగునీరు బంద్ చేస్తే ఎలా అని పలు గ్రామాల రైతులు అధికారుల తీరుపై మండిపడు తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 316.64 నీటి లెవె ల్ ఉండగా ప్రధాన ఎడమ కాలువ ద్వారా 1.9 ఎ త్తు షట్టర్లను ఎత్తి 1200 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులో నీరు అం దచేయాలంటే ఎడమ కాలువ ద్వారా దిగువకు ఎక్కువ పోకుండా ఆపుకోవాల్సిన అధికారులు పిల్ల కాలువలను బంద్ చేయిస్తే ఏం ప్రయోజనం ఉంటుందని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

వారబందీగా నీటి విడుదల....

ప్రాజెక్టులో నీటి లేని కారణంగానే డిస్ట్రిబ్యూటరీ కాలువలను బంద్ చేశామని, ఎగువ నుంచి ప్రా జెక్టు నీరు రావడం లేదు. ప్రధాన ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగిన డిస్ట్రిబ్యూటరీ కాలువలకు మాత్రం రెండు రోజులకు ఒక్కసారి వదిలే ప్రయత్నం చేస్తాం. రైతులు సహకరించాలి.

- శ్రీధర్, జూరాల ప్రాజెక్టు ఈఈ

రైతుల పక్షాన ఆందోళన చేస్తాం

ప్రధాన ఎడమ కాలువ ద్వారా అధికారులు ఇష్టానుసారంగా కిందికి సాగునీటిని వదులుతూ ఈ ప్రాంత రైతులను ఇబ్బందికి గురి చేయడానికి డిస్ట్రిబ్యూటరీ కాలువలు బంద్ చేయడం ఎంతవ రకు న్యాయమని టీడీపీ ఆత్మకూర్ మండల నాయకులు రామలక్ష్మారెడ్డి, బాలకిష్టారెడ్డి, ఎస్‌టీడీ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు అశ్వినికుమార్, పుట్టాల రమేష్, తిరుపతయ్యగౌడ్, సర్పంచ వెంకటేష్ ప్రశ్నించారు. వారబందీ పేరుతో ఆత్మ కూర్, అమరచింత మండలాల రైతులకు ఇబ్బంది కల్గించాలని చూస్తే వారిపక్షాన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. రైతులు వరినాట్లు పెట్టుకుంటున్న ఈ సమయం లో ప్రాజెక్టు చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలు నిలిపివేసి వారబంది అనడం సిగ్గు చేటు అయిన విషయమని వారు పేర్కొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లాలో సోమవారం నలుగురు బెట్టింగ్ రాయుళ్లను అరె స్టు చేసినట్లు పట్టణ ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. గతంలో 15 మంది నిర్వాహకులను అరెస్టు చేసిన విషయం విదితమే. మొదట వేణు అపార్ట్‌మెంట్ లో ప్రధాన నిందితుడైన అయిజకు చెందిన రాఘ వాచారితో వీరికి సత్సంబంధాలుండి నిర్వాహకులు గా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించి వీరిని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం అరెస్టు చేసినవారిలో గద్వాలకు చెందిన ధన్ సింగ్, నరేష్ గౌడ్, అయిజకు చెందిన ఏబు, కర్నూల్‌కు చెందిన మాధవకృష్ణతోపా టు గద్వాల పట్టణ ఎస్‌ఐ అదు పులోకి తీసుకుని వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్ ల ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

విధి నిర్వహణలో ఆగిన ఉపాధ్యాయుడి ఊపిరి !

- కన్నీటిపర్యంతమైనతోటి ఉపాధ్యాయులు



రామిరెడ్డి(ఫైల్)

మానవపాడు : విధినిర్వహణలో ఓ ఉపాధ్యా యుడు మృతిచెందిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడులో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మానవపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 23మంది ఉపా ధ్యాయులున్నారు. వారిలో రామిరెడ్డి అనే ఉపాధ్యా యుడు 24జూలై 2009లో బదిలీపై మానవపా డుకు వచ్చారు. సోమవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో కాస్త అస్వస్థతగా ఉందని తోటి ఉపా ధ్యాయులతో చెప్పాడు. భోజన విరామం తర్వాత క్లాస్ లేకపోవడంతో విశ్రాంతి గదిలో కుర్చీలో సేద తీరుతూ ఒక్కసారిగా కింద పడిపోయాడు. శబ్దం రావడంతో గదిలోకి ఉపాధ్యాయులు వెళ్లి చూడగా అచేతనస్థితిలో రామిరెడ్డి ఉన్నాడు. వెంటనే అత న్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థి తి విషమించడంతో కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్ప త్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించా రు. అప్పటివరకు అందరితో కలిసి భోజనం చేసిన రామిరెడ్డి తమతో లేడని తెలిసి తోటి ఉపాధ్యా యులు కన్నీ టిపర్యంతమ య్యారు. రామిరెడ్డి వివాదా లకు దూరంగా ఉంటూ, ఎంతో ఆప్యాయంగా పలక రించేవారని తోటిఉపాధ్యా యులు తెలిపారు. ఎనిమిదే ళ్లుగా విద్యార్థులతోనే కాకుం డా తల్లిదండ్రులతోనూ మంచి అనుబంధం ఉంద ని ఉపాధ్యాయులు మురళీధర్, రామేష్‌గుప్త, నాగేందర్‌రావు, మద్దిలేటిలు తెలిపారు. రామిరెడ్డి మృతికి డీఈఓ వేణుగోపాల్ సంతాపం తెలిపిన ట్లు చెప్పారు. రామిరెడ్డికి భార్య వేణమ్మ, ఇద్దరు కూమార్తెలున్నారు. ఈయన స్వగ్రామం అయిజ మండలం చిన్నతాండ్రపాడు. మంగళవారం స్వగ్రా మంలోనే అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతికి సంతాపంగా మంగళవారం పాఠశాలకు సెలవు ప్రకటించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

నాగర్‌కర్నూల్ క్రైం : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో యువ రైతు కుర్వ మొగులాల్(32) మృతి చెందినట్లు ఎస్సై పురుషోత్తం సోమవారం తెలిపారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామానికి చెందిన మొగులాల్ పత్తి చేనుకు క్రిమిసంహారక మందు కొట్టేందు కు అత్తగారి దగ్గర తైవాన్ స్ప్రే పంప్ తెచ్చేందుకు పెద్దముద్దనూరు గ్రామానికి ద్విచక్రవాహనంపై ఆదివారం సాయంత్రం వెళ్తుండగా వనపట్ల స్టేజి సమీపంలో ఇండికా కారు ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. హైదరాబాద్‌కు చెందినకొందరు ఇండికా కారులో దైవదర్శనం కోసం నాయినోనిపల్లి మైసమ్మ దగ్గ రకు వెళ్లి తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బాధిత కుటుంబానికిఅప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు.

బైక్ ప్రమాదంలో యువకుడు..

నారాయణపేటటౌన్: బైక్ ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మండలం పెద్దజట్రం వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్దజట్రం గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్, రాజేష్‌లు బైక్‌పై పే టకు వెళ్తుండగా చిన్నజట్రం వద్ద రోడ్డుపై ఆంజనేయులు అనేవ్యక్తి రావడంతో అతన్ని ఢీకొట్టారు. దాంతో అరుణ్‌కుమార్ తలకు తీవ్ర గాయాలుకాగా, వెనుకనున్న రాజేష్‌కు గాయాలు కాలేదు. ఆంజనే యులు కాలుకు గాయమైంది. అరుణ్‌కుమార్‌ను చికిత్స కోసం పేట ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయగా పరిస్థితి విష మించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అరుణ్‌కుమార్ చికిత్స పొందుతూ ఉదయం మృతిచెందినట్లు బసవాపురం రాజు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ యాదగిరి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మధుసూ దన్ గౌడ్ తెలిపారు.

డీసీఎం ఢీకొని ఒకరు..

కృష్ణ: డీసీఎం ఢీకొని బైక్ నడుపుతున్న వ్యక్తి మృతిచెందిన సం ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణమండలం గుడెబల్లూర్ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రం సిరివార్ గ్రామానికి చెందిన కిరణ్ (39) తన బైక్‌పై మక్త ల్‌కు వెళ్తుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న డీసీఎం బైకును ఢీకొ ట్టడంతో కిరణ్ తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలించామన్నారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు



విమలాబాయి

మిడ్జిల్ :మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం భైరంపల్లి గ్రామానికి చెందిన విమలాబాయి ఈ నెల 19 నుంచి కనిపిం చటంలేదని ఎస్సై ఆవు ల సైదులు సోమ వారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. భైరంపల్లికి చెందిన వినోద్ భార్య విమ లాబాయి ఈ నెల 19న ఇంటినుంచి బయ టకు వె ళ్లి తిరిగిరాకపోవడంతో బంధు వులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తమ్ముడు లక్ష్మీకాంత్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు. తెలిసిన వారు మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సెల్ నెంబర్, 9440900911కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని ఎస్సై ఆవుల సైదులు కోరారు.

విద్యార్థి అదృశ్యం



నాగరాజు

ఇటిక్యాలరూరల్ : జోగుళాంబ గద్వా ల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన నాగరా జు అనే విద్యార్థి అదృశ్యమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇటిక్యాల ఎస్‌ఐ జగదీశ్వర్ కథనం ప్రకారం హైదరా బాదు నారాయణ కాలేజ్‌లో ఇంటర్మీడియె ట్ చదువుతున్న విద్యార్థి నాగరాజు ఆదివా రం ఇంటినుంచి తల్లిదండ్రులు ఇచ్చిన సెల్ ఫోన్ తీసుకుని బయలుదేరాడు. ఆదివారం సాయంత్రం దాకా సెల్‌ఫోన్ అందుబా టులో ఉందని, అనంతరం అందుబాటు లో లేకపోవడంతో కాలేజ్‌లో ఆరా తీయగా అక్కడికి వెళ్లకపోవడంతో సోమవారం ఇటిక్యాల ఎస్‌ఐకి ఫిర్యాదు చేశారు. విద్యార్థి అదృశ్యం అనుమానాస్పదంగా ఉందని, పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

మంత్రి జూపల్లి హామీపై హర్షం

కొల్లాపూర్ రూరల్: జిల్లా కేంద్రంలో ఫొటో గ్రాఫర్స్‌కు సొంత భవనం కోసం రూ.10 లక్షలు ఇస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించడంపై ఆ సంఘం కొల్లాపూర్ యూనియX తాలుకా అధ్యక్షుడు కట్టా శ్రీనివాసులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఫొటో గ్రాఫర్ల సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

వాల్ పోస్టర్ విడుదల


కొల్లాపూర్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగులు

కొల్లాపూర్ రూరల్: కంట్రిబ్యూటర్ పెన్షX స్కీం విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న టీఎస్‌సీపీఎస్‌ఈఏ తలపెట్టిన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న లక్షా,20వేల, 571 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు సీపీఎస్ మూలంగా రోడ్డునపడే పరిస్థితి ఉందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి 1980లో పెన్షX రూల్స్‌ను ప్రతి ఉద్యోగికి వర్తింపజేస్తూ భద్రత కల్పించాల ని వారు డిమాండ్ చేశారు. నాయకులు బృంగి కృష్ణప్రసాద్, డీటీ ఎక్బాల్, ఆర్ఐ రాజేశ్వరి, వీఆర్వోలు చెన్నయ్య, కురుమ య్య, శ్రీరాములు, సత్యనారాయణ, అనిత, రమణబాయి, లక్ష్మి, కాంతX రెడ్డి, మల్లేష్, గణేష్ పాల్గొన్నారు.

ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు

కోడేరు: ప్రజావాణిలో ఎనిమిది ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ కృష్ణయ్య సోమవారం తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. కార్యక్రమానికి అధికారులు చాలావరకు గైర్హాజర్ కావడంతో ఫిర్యాదుదారులు మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఏవో శ్రీరాం, ఎంఈవో ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని సర్వే చేయాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు

కొల్లాపూర్ రూరల్: మండల కేంద్రంలో సోమవారం ప్రజావాణిలో వాల్మీకి యువకబృందంవారు పంచాయతీకి చెందిన స్థలాన్ని సర్వే చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కొల్లాపూర్ నగరపంచాయతీ స్థలాన్ని మజీద్ కమిటీవారు ఉర్దూ పాఠశాలకొరకు కబ్జాచేసి సెప్టిక్ ట్యాంక్ నిర్మించారని, దాని మూలంగా వాసన వస్తోందని, వెంటనే ఖాళీ స్థలంపై సర్వే చేయాలని వారు కోరారు.

విశ్వ బ్రాహ్మణుల గ్రామ కమిటీ ఎన్నిక

కోడేరు: మండల పరిధిలోని నార్పాయిపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణుల గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమేష్, ఉపాధ్యక్షుడిగా దేవేంద్రం, కార్యదర్శి దేవయ్య, సహాయకార్యదర్శిగా విష్ణుమూర్తి, కోశాధికారి భానుమూర్తి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

ఇందిరమ్మ బిల్లుల పరిశీలన

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో సోమవారం తహసీల్దార్ వెంకటరమణ ఇందిరమ్మ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గతంలో కట్టిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసినవి, అసంపూర్తిగా వదిలివేసిన వాటికి సంబందిధించిన రికార్డులను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో సర్పంచX ఉశేనX, ఆర్ఐ హన్మంతX, పంచాయతీ రాజ్ ఏఈ సాయిరాం, వీఆర్వో సత్యనారాయణ, వీఆర్ఏ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల గౌడ సంఘం కమిటీ ఎన్నిక


నియామక పత్రం ఇస్తున్న నాయకులు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అధ్యక్షుడిగా పట్టపర్ల భాస్కర్‌గౌడ్, సలహాదారులుగా పి.జనార్ధనX గౌడ్, వం గ మేఘనాథ్‌గౌడ్, విష్ణుగౌడ్, ఉపాధ్యక్షులుగా పటపర్ల రామనX గౌడ్, సీతారామనX గౌడ్, అధికార ప్రతినిధిగా విష్ణుగౌ డ్, ప్రధాన కార్యదర్శిగా సురేందర్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బాలరాజుగౌడ్, కోశాధికారిగా మాచర్ల రవికుమార్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మధుగౌడ్, సోమన్నగౌడ్, రాజన్నగౌడ్‌లను ఎన్నుకున్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

పెద్దకొత్తపల్లి: ఈ నెల 25నుంచి ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ అశోక్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషతX కార్యాలయంలో వివిధ గ్రామాలకులపెద్దలు, వివిధ పార్టీల నాయకులు, పోలీస్‌ల ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ప్రతిష్టించే వా రు అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరమణ, జడ్పీటీసీ సింగారం వెంకటయ్య, ఇనX చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏఎస్సై ఆల్మొద్దినX, హెడ్‌కానిస్టేబుల్ శంకరయ్య, చాంద్‌భాష, వెంకటేష్, శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఈ దారి.. బురద దారి

- రోడ్డుపైన చేరిన మురుగు నీరు
- ఇబ్బందుల్లో విద్యార్థులు, రైతులు

నా దారి.. రహదారి అని నరసింహ సినిమాలో రజనీకాంతX డైలాగ్ చెబుతాడు.. అచ్చం అదే తరహాలో పెద్దకొత్తపల్లి ఎస్సీ వసతిగృహ విద్యార్థులు మా దారి.. బురద దారి అని చెబుతున్నారు. రజనీకాంతX డైలాగ్‌కు సినిమా హాల్లో ఈలలు, కేకలు, చప్పట్ల మోత మోగితే.. ఈ విద్యార్థుల ఆవేదన అరణ్యరోదనే.


మురుగునీరు, బురదతో అస్తవ్యస్తంగా ఉన్న పెద్దకొత్తపల్లి ఎస్సీ హాస్టల్‌కు వెళ్లే రహదారి

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహానికి వెళ్ళే రహదారి మురుగునీరు చేరి బురద మయమైంది. దీంతో విద్యార్థులు వసతిగృహానికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దకొత్తపల్లి బీసీ కాలనీలో ఎస్సీ బాలుర వసతి గృహం ఉంది. హాస్టల్ ముందున్న రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం విద్యార్థులు వసతి గృహం నుంచి పాఠశాలకు వెళ్లాలంటే ఈ మురుగునీటిలో అవస్థలు పడాల్సిందే. రైతులు కూడా ఇదేదారి గుండా పొలాలకు వెళ్లాల్సి ఉంది. దీంతో వారికీ ఇబ్బందులు తప్పడంలేదు. గుంతలో మొరం పోసి శుభ్రం చేయకపోవడంతో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో వసతి గృహ విద్యార్థులు దోమల బెడదకు తాళలేక పోతున్నారు. రహదారి ఇలాగే ఉంటే విద్యార్థులు వ్యాధుల బారినపడే అవకాశం ఉంది. ప్రభుత్వం స్వచ్ఛ భారతX లో భాగంగా పరిసరాలు పరిశుభ్రపరచుకోవాలని పేర్కొంటున్నా స్థానిక యంత్రాంగానికి పట్టినట్లు లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాలుర వసతి గృహం ముందు మురుగు నీటిపై మొరం పోసి రహదారిని శుభ్రం చేయాలని విద్యార్థులతోపాటు రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డుపై నీరు చేరి బురద ఉండటంతో ప్రతిరోజు పాఠశాలకు వెళ్లడానికి, వసతి గృహానికి చేరుకోవాలంటే ఇబ్బంది పడుతున్నాం. మురుగు నీటిమయమైన రహదారికి మరమ్మతు చేయాలి.

- బాలరాజు, వసతి గృహ విద్యార్థి

మొరం పోసి శుభ్ర పరచాలి



వసతి గృహ ఆవరణలో రోడ్డుపై మురుగునీటిలో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమలవల్ల రోగాలు వస్తున్నాయి. వెంటనే మురుగునీటిని తొలగించాలి.

- ఎం.రమేష్, వసతిగృహ విద్యార్థి

వ్యక్తిపై అడవిపంది దాడి

పెంట్లవెల్లి: కొల్లాపూర్ మండలంరామాపురంలో సోమవారం ఓ వ్యక్తిపై అడవిపంది దాడిచేసింది. బాధితుల వివరాల ప్రకారం సేవ్య ఉశేనX రోజులాగానే పొలం దగ్గరికి వెళ్లి పని చేస్తుండగా ఎదురుగా అడవి పంది వచ్చి అతడిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన ఉశేనX ను పక్కన ఉన్న పొలంలో పని చేస్తున్న వారు గమనించి చికిత్స నిమిత్తం కొల్లాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు.

'బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి'

పెంట్లవెల్లి: నిరుపయోకంగా ఉన్న బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చి బస్సులు ఆవరణంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పెంట్లవెల్లి యూతX కాంగ్రెస్ నాయకుడు రఫియొద్దీనX సోమవారం ఆర్ఐ గోవింద్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ఉపయోగంలో లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో బస్టాండ్ ఆవరణలో నిత్యం ప్రైవేట్ వాహనాలు నిలుపుతున్నారని పేర్కొ రు. గ్రామంలోని చెత్తనంతా బస్టాండ్ ఆవరణలో తెచ్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లింగం, వేటూరివెంకటయ్య పాల్గొన్నారు.

ఆరో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె



ఉద్యోగులకు సంఘీభావం తెల్పుతున్న సర్పంచX

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచX కోట్ల సురేందర్ వారికి సంఘీభావం తెలిపారు. ఉద్యోగులు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ తపాలా ఉద్యోగులను టార్గెట్ పేరుతో వేధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తపాళ ఉద్యోగులను సివిల్ సర్వెంట్స్‌గా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు డిష్ శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ హన్మంతX, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, తపాలా ఉద్యోగులు జాఫర్, కిషోర్, రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దకొత్తపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనంను అందించాలని తహసీల్దార్ అశోక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నకారుపాముల ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో వెంకటరమణమ్మ, సర్పంచX ఎల్లమ్మ, కో ఆప్షనX సభ్యులు ఎండి. సలీం తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా వాక్సినX విద్యార్థులకు తప్పనిసరి

పెంట్లవెల్లి: ప్రతి విద్యార్థికి రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు టీకాలు వేయడం మూలంగా రోగనిరోధక శక్తి వస్తుందన్నారు. అలాగే తట్టు లాంటి వ్యాధులు దరిచేరవన్నారు. సర్పంచX ఉశేనX, ఆర్ఐ హన్మంతX, ఏఎనX ఎం మంజుల, వీఆర్వో సత్యం పాల్గొన్నారు.


చిన్నకారుపాములలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

సింగోటం (కొల్లాపూర్ రూరల్): సింగోటం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు రుబెల్లా టీకాలు వైద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15సంవత్సరాల విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సినX కచ్చితంగా ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో హెచX ఎం కురుమయ్య, ఉప సర్పంచX బాలమ్మ, ఏఎనX ఎం రమణమ్మ, ఆశ కార్యకర్తలు పాలొన్నారు.

ప్రతి చిన్నారికి రుబెల్లా టీకాను వేయించాలి

పెద్దకొత్తపల్లి: రుబెల్లా టీకాలను ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వేయించాలని తహసీల్దార్ బి.అశోక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నాకారుపాముల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు గ్రామంలో ఇంటింటికీ తిరిగి రుబెల్లా టీకాలను వేయాలన్నారు. ఈ టీకాలను వాడం మూలంగా విద్యార్థులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడీపీవో వెంకటరమణమ్మ, సర్పంచX ఎల్లమ్మ, కో ఆప్షనX సభ్యులు ఎండి. సలీం తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ రిపోర్టర్	998541 1502
పీసీ ఇన్‌చార్జి	998541 0921
వైద్యవిభాగం	95739 56521
వ్యవసాయం	98663 96565
వనపర్తిక్రైం	89855 34383
పురపాలకం	94410 24635
గోపాల్‌పేట	9440766142
ఖిల్లాఘనపురం	9704455456

లబ్ధిదారులకు చెక్కులు అందజేత



చెక్కును అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి వ్యసాయం: మండలంలోని చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన వాకిటి వెంకటయ్య కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం చెక్కును అందజేశారు. వెంకటయ్య ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందారు. అతను టీఆర్‌ఎస్ సభ్యత్వం కలిగి ఉండటంతో ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి రూ.2 లక్షలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ నీలమ్మయాదవ్, ఎంపీపీ శంకర్‌నాయక్, టీఆర్‌ఎస్ నాయకుడు వెంకట్రావు తదితరులు ఉన్నారు.

గోపాల్‌పేట: అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు బండరావిపాకుల, రేవల్లి గ్రామాలను పర్యటించారు. గత 9నెలల క్రితం గోపాల్‌పేటకు చెందిన యాపచెట్టు ప్రసాద్, రామన్‌పాడు పైపు లైన్ పనులకు కూలీగా వెళ్లగా పైపు మీద పడి మృతి చెందాడు. యాపచెట్టు ప్రసాద్ పార్టీ సభ్యత్వం కల్గి ఉండటంతో అతని కుటుంబానికి ఇన్సూరెన్స్ రూ.2లక్షలు మంజూరు కావడంతో మృతుడికి భార్య యాదమ్మకు చెక్కును ఆయన అందజేశారు. రేవల్లి మండలంలో కావలి కాశీం, రోడ్డు ప్రమాదానికి గురికాగా చికిత్స కోసం రూ.60 వేలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జానకీరాంరెడ్డి, సర్పంచు పద్మాబాలరాజు, వైస్ ఎంపీపీ రాజేశ్వరీ, చంద్రశేఖర్, నాయకులు సత్యశీలారెడ్డి, గాజుల కోదండం, సింగిల్‌విండో చైర్మన్ రఘురామారావు, డైరెక్టర్ గాజుల శ్రీను, వెంకట్‌స్వామి తదితరులు ఉన్నారు.

మహిళా సమాఖ్య అభివృద్ధికి కృషి

● ఎంఎంఎస్ అధ్యక్షురాలు తిరుపతమ్మ

వనపర్తి వ్యవసాయం: మండలం మహిళా సమాఖ్య అభివృద్ధి కోసం కృషి చేస్తామని మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తిరుపతమ్మ, కోశాధికారి రేణుక అన్నారు. సోమవారం సమాఖ్య భవనంలో విలేకరులతో మాట్లాడారు. తాము ఏ పార్టీకి సంబంధం లేదని, అందరు సమానమేనని అన్నారు. కేవలం మహిళా సంఘాల వారిని ఆర్థికంగా ఎదిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో పాలకవర్గంసభ్యులు శారద, గోవిందమ్మ ఉన్నారు.

బెల్లం పానకం ధ్వంసం

వనపర్తి క్రైం: వనపర్తి మండల పరిధిలోని మేఘ్యాతండా, ఆయా తండాలలో సోమవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ భాస్కర్ గౌడ్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా సారా అమ్ముతున్నారనే సమాచారంతో దాడులుచేసి 200 లీటర్ల బెల్లం పానకం ధ్వసం చేసి, 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. సారా విక్రయిస్తున్న లక్ష్మణ్‌నాయక్, కుంబ్లీ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. దాడులలో టాస్క్‌ఫోర్స్ ఎస్సై వెంకట్రాములు, హెడ్‌కానిస్టేబుల్ భగవంతు గౌడ్, సిబ్బంది కొండన్న, ధన్‌రాజు, లక్ష్మి పాల్గొన్నారు.

పోలీసు ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు

వనపర్తిక్రైం: ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు వచ్చాయి. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని వచ్చిన ఫిర్యాదుదారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిట్యాల గ్రామంలో ప్రతాప్, హేమలత, నరసింహ్మలు అక్రమంగా దుకాణాల్లో మద్యం విక్రయించడం వల్ల గ్రామంలో గొడవలు జరుగుతున్నాయని గ్రామానికి చెందిన విష్ణువర్దన్‌రావు విన్నవించారు. భర్త అశోక్ వేధిస్తూ చిత్రహింసలకు పాల్పడుతున్నాడని కొత్తకోటకు చెందిన శారద ఫిర్యాదు చేశారు. జిల్లాకేంద్రంలోని రాంనగర్‌కు చెందిన అర్చన భర్త రవికుమార్ అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన రాజ్యలక్ష్మి, మా భూమిని కొని మాపై దౌర్జన్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

కంపు... కంపు



రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో నిలిచి ఉన్న మురుగునీరు



మురుగులో స్వైర విహారం చేస్తున్న పందులు

● ముక్కు మూసుకొని వెళ్తున్న వాహనదారులు
● దుర్వాసన భరించలేక పోతున్న ప్రజలు

వనపర్తి అర్బన్: పట్టణంలోని టీచర్స్ కాలనీకి వెళ్ళే దారిలోని ఖాళీ స్థలంలో మురుగునీరు నిలిచి ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. దాని పక్కనే రోడ్డు ఉండటంతో అటు వెళ్ళే వాహనదారులు ముక్కు మూసుకొని వెళ్తున్నారు. టీచర్సు కాలనీలో పలు ఇళ్ల మురుగునీరు ఆ ప్లాటులో వచ్చి చేరుకోవడంతో నీరు ఎటు వెళ్ళలేక నిలిచి ఉంటుంది. దీంతో అక్కడ పందులు తమ ఆవాసాలుగా మార్చుకుంది. దీంతో ఆ చుట్టు పక్కల నివాసం ఉండే వారు ఆ వాసనను భరించలేకపోతున్నామని వాపోతున్నారు. జిల్లా కేంద్రం కావడంతో వనపర్తికి వచ్చే ప్రయాణికుల సంఖ్య పెరిగింది. పెబ్బేరు, శ్రీరంగాపురం ఆయా మండలాల ప్రజలు పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చి వెళ్తుంటారు. టీచర్స్ కాలనీ సమీపంలోకి వచ్చే సరికి ఆ వాసనను భరించలేకపోతున్నామని వాపోతున్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారిందని, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రహదారి గుండా వెళ్తున్న చూసీ చూడనట్లు వెళ్తున్నారని ఆ చుట్టు పక్కల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు కూడా చెత్తచెదారం, ప్లాస్టిక్ కవర్లు వేయడంతో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ ప్రాంతంలో పలువురు మూత్ర విసర్జన చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



సమస్యను కాలనీవాసులు మా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అక్కడ ఖాళీ స్థలం ఉండడం వలన చుట్టు పక్కల వాళ్లు చెత్తచెదారం వేయడంతో మురుగుగా మారి దుర్వాసన వస్తుంది. తొందరలోనే ఆ ప్రాంతాన్ని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయిస్తాం

● ఖైరున్ బేగం, కౌన్సిలర్

ఆలయాలలో ప్రత్యేక పూజలు

వనపర్తి వ్యవసాయం: అమావాస్యను పురస్కరించుకొని మండలంలోని అచ్యుతాపురం శివారులో గుంటి పంచముఖి ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేశారు. స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాజనగరం రోడ్డులోని గోశాలలో నిర్వాహకులు రామాచార్యులు మహాలక్ష్మియాగం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని వీరన్నగట్టుపై వెలసిన వీరభద్రస్వామి ఆలయంలో శ్రావణ ఆఖరి సోమవారం సందర్భంగా అమావాస్యను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆలయానికి చేరుకొని అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కుమారుడు రవిశంకర్ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన మజ్దూర్ వీరన్న, మణ్యమ్మలు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీసభ్యులు ఆలయ ధర్మకర్తకుమారుడైన రవిశంకర్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కమ్మరిగోపి, వాసవెంకటేష్, విక్రమ్, క్యామవెంకటేష్, భాస్కర్, రాములు, రాజు, తదితరులు ఉన్నారు.



స్వామివారికి పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

విద్యార్థుకు ఉచితంగా బస్‌పాస్‌లు ఇవ్వాలి

● పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బస్‌డిపో ముందు ధర్నా

వనపర్తి విద్యావిభాగం: విద్యార్థుల సంఖ్యకనుగుణంగా బస్‌ల సంఖ్యను పెంచాలని, విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్‌లు ఇవ్వాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గణేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బస్‌డిపో ముందు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. జిల్లాలో 6వేల మంది పాస్‌లకు డబ్బులు కడుతున్నారని, 4వేల మంది ఫ్రీ పాస్‌లు ఉన్నాయని, సుమారు 10వేల మంది విద్యార్థులు ఉంటే సరిపడా బస్‌లు లేక ఎన్ని ఇబ్బందులు పడుతున్నారని ఆరోరిచారు. బస్‌పాస్ కౌం టర్లు మండలంలో లేకపోవడంతో టౌన్‌కు రావాల్సిన పరిస్థితి ఎదురువుతుందని, ప్రతి మండల కేంద్రానికి కౌంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కృష్ణ, నాయకులు రమేష్, ముని, పృధ్వి, భానుప్రకాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



బృందావన్	గౌతమ్‌నందా
శ్రీరామ	జయజానకీ నాయక
శ్రీనివాస	ఫిదా
శ్రీవెంకటేశ్వర	నేనేరాజునేనుమంత్రి
శ్రీరంగ	లై

వనపర్తిలో కూరగాయల ధరలు

టమాట	40	పచ్చిమిర్చి	40
కారకకాయ	40	ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20	బెండకాయ	40
క్యారెట్	80	క్యాబేజీ	30
బీన్స్	80	బీరకాయ	40
బీట్‌రూట్	40	క్యాప్సికం	60
చెవులకాయ	30	దొండకాయ	30
వంకాయ	40	క్యాలిఫ్లవర్	40

వనపర్తి గ్యాస్ సమాచారం

వెంకటేశ్వర	94401 56789
సాయి గాయత్రి	08545-232235
శ్రీబాలాజీ భారత్	08545-230024

వనపర్తి మండలం

తహసీల్దార్	9000101531
ఎంపీడీవో	8008901099
వ్యవసాయాధికారి	7288894325
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	9100121978
పీఆర్‌ఏఈ	9052818476
ఐబీ ఏఈ	9701375942
పశువైద్యాధికారి	7702771430
ఎస్సై	9440904757
ఏపీవో	7095505100
ఏపీఎం	8790990879
ఎంఈవో	9550414427

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

డీజేలకు అనుమతిలేదు

● నాగశేఖర్‌రెడ్డి, పట్టణ ఎస్సై



వనపర్తి క్రైం: వినాయక చవితి ఉత్సవాలకు డీజేల అనుమతి లేదని, సోషల్ కోర్టు అనుమతి ఇచ్చిందని వస్తున్న వార్తలు అన్ని పుకార్లే వాటిని నమ్మవద్దని పట్టణ ఎస్సై నాగశేఖర్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

వినాయక మండపాలకు ఎవరి దగ్గర అనుమతి తీసుకోవాలి. అనుమతి తీసుకొని వారిపై ఎలాంటి చర్యలుంటాయి..?

పట్టణంలోని ప్రతి కాలనీలో ఏర్పాటు చేస్తే ప్రతి మండపానికి డీఎస్పీ దగ్గర అనుమతి తీసుకోవాలి. అనుమతి లేని మండపాలు ఏర్పాటు చేస్తే కమిటీ మెంబర్స్‌పై చర్యలు తీసుకుంటాం.

గతంలో కాలనీలలోని రోడ్లపై ఏర్పాటు చేస్తే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సంవత్సరం ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు..?

రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయొద్దని ఇటీవలే శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ సూచించారు. రోడ్లపై ఏర్పాటు చేయకుండా సగం రోడ్డు వాహనాల రాకపోకలకు విడిచి మిగితా రోడ్డులో ఏర్పాటు చేసుకోవాలి.

ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

గణేష్ ఉత్సవాలలో ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు గానీ, నిబంధనలు ఉల్లంఘిస్తే వాళ్ళపై కేసులు నమోదు చేస్తాం.

చెంచులక్ష్మికి దిక్కెవరు ?

● శిథిలమవుతున్న మ్యూజియం ● రూ. 30లక్షలతో పునరుద్ధరణ
● రాష్ట్రంలో నాలుగు చోట్ల గిరిజన మ్యూజియాల ఏర్పాటు

అచ్చంపేట: నల్లమల అభయారణ్యంలో ఏర్పాటు చేసిన చెంచులక్ష్మి మ్యూజియం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అటవీ అందాలు, ప్రకృతి సోయగాలు, వన్య ప్రాణుల సం చారం, పక్షుల కిలకిలరావాలకు తోడు కృష్ణమ్మ గల గలలతో అనునిత్యం సవ్వడి చేస్తూ నల్లమల అభయారణ్యంలో మమేకమై ఎంతో మంది చెంచులు జీవనం కొనసాగిస్తు న్నారు. వారి జీవన శైలి, వారి వృత్తాంతం, వారి కళలు, సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్‌లో అటవీ ప్రాంతంలో చెంచులక్ష్మీ మ్యూజియాన్ని 2008లో రూ. 20లక్షలతో ఏర్పాటు చేశారు. ఈమ్యూజియంలో కొండ చరియలు, చెంచుల జీవన శైలికి అద్దం పట్టే విధంగా తేనె సేకరణ పద్ధతులు, చెంచుల సహజ కృత్యాలు, మారణాయుధాలు, వైద్యం కోసం ఎలా తరలించే విధానం తదితర అంశాలు కళ్ళకు అద్దం పట్టే విధంగా తయారుచేసి ఇక్కడ ఉంచారు. అనునిత్యం హైదరాబాద్-శ్రీశైలం వెళ్లే యాత్రికులు, పర్యాటకులు ఈ మ్యూజియంను సందర్శించి వారి జీవనశైలిని అర్థం చేసుకునే వారు.

శిథిలావస్థకు చేరిన మ్యూజియం

రూ.20లక్షలతో నిర్మించిన చెంచు మ్యూజియం ఆలనా పాలన లేకా శిథిలమైపోతుంది. ఒకప్పుడుపర్యాటకులతో కళకళలాడిన ఈమ్యూజియం నేడు అంధకారంలోకి నెట్టబడింది. చెంచుల జీవన విధానాన్ని అద్దంపట్టే విధంగా బొమ్మలు ఈమ్యూజియంలో ఏర్పాటు చేస్తే అవి ధ్వంసమయ్యాయి.

2008లో ఏర్పాటు అయిన మ్యూజియం

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన మ్యూజియం 2008లోనే రూ. 20 లక్షల వ్యయాంతో ఏర్పాటు చేశారు. ఈ మ్యూజియంలో నల్లమలలో జీవిస్తున్న చెంచుల జీవనవిధానానికి అద్దంపట్టే విధంగా ఆయా ఆకృతులలో బొమ్మలను తయారు చేయించి ఉంచారు. ఈ మ్యూజియంను సందర్శించాలంటే ఒక సందర్శకుని నుంచి రూ. 5 రుసుము తీసుకొని అనుమతించే వారు. కాలక్రమేనా ఈ మ్యూజియంలో బొమ్మలు ఒక్కొక్కటిగా ధ్వంసంమై పోయాయి.

నాలుగు చోట్ల గిరిజన మ్యూజియాలు

రాష్ట్రంలో నాలుగుచోట్ల గిరిజన మ్యూజియాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్‌లో ఉన్న మ్యూజియం పునరుద్ధరణతో పాటు మేడారం, రంజీగోండ్, నిర్మల్ మ్యూజియాలున్నాయి.


కళ తప్పిన మ్యూజియం

ప్రతి పాదనలు పంపాం

మన్ననూర్‌లో ఏర్పాటుచేసిన చెంచు లక్ష్మీ మ్యూజియం పునరుద్దరణ కోసం రూ. 30 లక్షలు అవసరం ఉంటుందని ప్రభుత్వానికి నివేదికలు అందించాం. ఏడాదిలోపు ఈనిధులు మంజూరౌతాయని ఆశిస్తున్నాం.

● సత్యనారాయణ, క్యూరేటర్, గిరిజన సంక్షేమ శాఖ




ధ్వంసమైన ఆకృతులు

నిధులు మంజూరు కాగానే పునరుద్ధరిస్తాం

2008లో నిర్మించిన చెంచు మ్యూజియం శిథిలావస్థకు చేరుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని మన్ననూర్ చెంచు లక్ష్మీ మ్యూజియంతో పాటు మరో మూడు ప్రాంతాలలో ఈ మ్యూజియాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్దం చేశాం. మన్ననూర్‌లో ఉన్న చెంచు మ్యూజియం నిర్వహణ కోసం ఎలాంటి నిధులు లేకపోవడంతో నిర్వహణ ఇబ్బందిగా మారింది. పర్యాటకుల నుంచి సేకరించిన టికెట్ రుసుము దాదాపు రూ. 70 వేలకు పైగా ఉన్నాయి. మ్యూజియం పునరుద్దరణ కోసం ఆనిధులను వెచ్చించాలని ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్ళాం.

● సత్యానంద్, డీఈ



- మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
- పూజలకు మట్టి గణనాథులే మంచిది
- మట్టి లంబోదరులను తయారు చేయడంలో మేము సైతం

తండ్రి బాటలో తనయుడు



స్థానిక కుమ్మరి వాడకు చెందిన తండ్రి శాంతప్పను స్ఫూర్తిగా తీసుకొని తనయుడైన శివ, చందులు గత పక్షం రోజులుగా శ్రమించి 12 ఫీట్ల ఎత్తుతో భారీ మట్టి వినాయకుడిని సర్వ సుందరంగా తయారు చేశారు. శివ ప్రస్తుతం మహబూబ్ నగర్ భవిత కళాశాలలో బైపీసీ ద్వితీయ సంత్సరం చదువుతు ఒడగా సమయం దొరికినప్పుడుల్లా మట్టి పాత్రలను తయారు చేస్తూ వినాయక విగ్రహాలను తయారు చేస్తాడు. త న సోదరుడు చందు సహాయంతో భారీ వినాయక విగ్రహాన్ని తయారు చేశారు.

● శివ ,కుమ్మరివాడ, నారాయణపేట

మట్టి గణపయ్యా నీ వెంటే మేమయ్యా

మట్టి గణపయ్యల తయారీలో దిట్ట



నారాయణపేట కుమ్మరి వాడలో విభిన్న ఆకృతు లలో తయారు చేయడంలో దిట్టగా తిరుపతి పేరును తెచ్చుకున్నాడు. చిన్న వినాయకుల నుంచి ఆరు ఫీట్ల ఎత్తుగల మట్టి వినాయకులను విభిన్న ఆకృతులలో చేస్తున్నాడు. ఐదు రోజులకు ఒక మట్టి భారీ వినాయకుడు సిద్ధం అవుతుంది. అందరితో భళా అనిపించుకుంటున్నాడు.



నారాయణపేట: ఓ బొజ్జ గణపయ్య నీవెంట మేమయ్యా .. జై బోలో మట్టి విఘ్నేశ్వ ర మహారాజ్ కిజై .. మట్టి గణపయ్యలను ప్రతిష్ఠిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అంటూ పలువురు ముందుకు వస్తున్నారు. పూజలకు మట్టి వినాయకులే శ్రేష్ఠమని చెబుతూ మట్టి విఘ్నాధిపతులను తయారు చేయడంలో మేము సైతమంటూ కుమ్మర్లు విభిన్న ఆకృతులతో మట్టి గణాధిపతులను సర్వ సుందరంగా తీర్చిదిద్ది సిద్ధం చేశారు. రసాయన రంగులతో తయారు చేసే ప్లాస్టరాఫ్ పారిస్ సిమెంట్ విగ్రహాలకు బదులు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని పలు సామాజిక మాధ్యమాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేస్తుండడంతో పాటు పర్యావరణ నిపుణులు సూచిస్తుండడంతో కొందరు మట్టి వినాయకులను ప్రతిష్ఠించేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే గణేష్ సంబరాల్లో ప్రత్యేకత చోటును సంపాదించు కున్న నారాయణపేటలో కొన్ని ఏళ్లుగా ఆర్యవైశ్య యువజన సంఘం, కుమ్మరివాడ, న్యూ జెండా కట్ట తదితర గణేష్ నిర్వహాకులు వస్తు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపయ్యలను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజించాలని ప్రతి ఒక్కరు సూచిస్తున్నారు.

మూడేళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాం



మూడేళ్లుగా వివిధ రకాలలో విభిన్న ఆకృతుల మట్టి వినాయకులను సిద్ధంచేసి విక్రయించాం. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల విగ్రహాలకు ఏటేటా డిమాండ్ పెరుగుతూనే ఉంది.

● కృష్ణ, కుమ్మరివాడ, నారాయణపేట



గడువు 31

ఆలోగా విద్యార్థుల ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి ● తద్వారా నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట
జిల్లాలో 1,850 పాఠశాలల్లో.. 2,25,942 మంది విద్యార్థులు ● ఇప్పటి వరకు 85.97 శాతం పూర్తి

మహబూబ్‌నగర విద్యావిభాగం: జిల్లాలోని 26 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, కేజీబీవీ, గురుకుల, ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 1,850 ఉన్నాయి. వీటన్నింటిలో 2,55,942 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. చైల్డ్ఇన్ఫోకు వీరందరి ఆధార్ నంబరును అనుసంధానం చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇప్పటి వరకు 2,26,066 మంది విద్యార్థుల ఆధార్‌ను అనుసంధానం చేశారు. అంటే 86.28 శాతం మాత్రమే పూర్తిచేశారు. అత్యధికంగా 95శాతం హన్వాడ, సీసీ కుంట, రాజాపూర్, నవాబ్‌పేట మండలాల్లో, మరో 11 మండలాల్లో 90శాతానికిపైగా పూర్తి చేశారు. ఏడు మండలాల్లో 80 నుంచి 90 శాతం అనుసంధానం చేశారు. మిగతా నాలుగు మండలాలు మహబూబ్‌నగర్ రూరల్, మహబూబ్‌నగర్అర్బన్X , మద్దూర్, క్రిష్ణ మండలాల్లో ఆధార్ నమోదు అనుకున్న స్థాయి లేదు. ఈ నెల 31 చివరి గడువు కాగా, ఆలోపు ఈ మండల్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ప్రధానంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దీనిపై దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వ కేజీబీవీ గురుకుల పాఠశాలల్లో కూడా ప్రధానోపాధ్యాయులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ఆధార్ కార్డు లేదన్న సాకుతో కొందరు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా తప్పుడు లెక్కలు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రక్రియ పూర్తయితే వీటన్నింటికీ అడ్డుకట్ట పడనుంది.



అలసత్వం వహిస్తే చర్యలు

విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోంది. కొందరు హెచ్X ఎంలు విద్యార్థుల సంఖ్యను హెచ్చు తగ్గులు చూపిస్తు ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపుతున్నారు. ఆధార్ అను సంధానం పూర్తయితే నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది. ఈనెల 31 లోపుఅనుసంధానం పూర్తిచేయాలని ఎంఈవోలు, హెచ్X ఎంలు, ప్రైవేట్‌స్కూళ్ల యాజమాన్యలతో కలెక్టర్, డీఈఓ ఇటీవల నిర్వహించిన సమావేశంలో సూచించారు.

గడువులోపు పూర్తి చేయాలి

చైల్డ్ ఇన్ఫోకు విద్యార్థుల ఆధార్ అనుసంధానం ఈ నెల 31లోపు పూర్తి చేయాలని ఆదేశించాం. ఇటీవల సమావేశాన్ని నిర్వహించి, ప్రైవేట్ పాఠశాలల యాజమానాలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. గడువులోపు పూర్తి చేయకుంటే సంబంధిత ఎంఈఓలు, హెచ్X ఎంలపై చర్యలు ఉంటాయి. ప్రతి మండలంలో వంద శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి.

● సోమిరెడ్డి, డీఈవో, మహబూబ్‌నగర్

గద్వాల :జూరాల పూడిక రోజురోజుకు పెరిగిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యాధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగానే ప్రాజెక్టులు సాగునీటి కాలువలను పునరుజ్జీవనం గావించేందుకు గాను ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఆధునీకీకరణ పనులు చేపడుతోంది. ఆయా ప్రాజెక్టులు, కాలువల ద్వారా నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీటిని అందించే లక్ష్యంగా నిధులు వెచ్చిస్తోంది. ఇప్పటికే పలు ప్రాజెక్టులు, పంట కాలువలు పునరుజ్జీవనానికి నోచుకున్నాయి. ఆ కోవలోకి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును చేర్చుతే బాగుండును అన్న ఆశ రైతాంగంలో వ్యక్తం అవుతోంది. జూరాల ప్రాజెక్టును గత కోన్నేళ్ళుగా సిల్ట్ సమస్య వేదిస్తోంది. దీని వల్ల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 11.85 టీఎంసీ నుంచి 9.6 టీఎంసీలకు పడిపోయింది. మరి కొంత కాలం ఇ లాగే సిల్ట్ సమస్యను వదిలివేస్తే అది అంతిమంగా ప్రాజెక్టు మనుగడనే ప్రశ్నార్థకం చేసే అవకాశాలు ఉంటాయని రైతాంగం అందోళన వ్యక్తం చేస్తోంది.

సమస్యల సుడిలో జూరాల

జూరాల ప్రాజెక్టు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు వరప్రదాయినీ... సాగు, తాగునీటిని అందించే ఏకైక ప్రాజెక్టు... ఇదీ ఇప్పుడు సమస్యల సుడిగుండంలో మునిగితేలుతోంది. ప్రాజెక్టులో వేలాది క్యూబిక్ మీటర్ల పూడిక పేరుకుపోయింది. దీని ప్రభావం కారణంగా ఏటా ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యంపై పెద్ద ప్రబావమే చూపుతోంది. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించే దశలో భారీ వరదలు వచ్చినపుడు ప్రాజెక్టుల్లో సిల్ట్ పేరుకుపోకుండా ఉండేందుకు గాను స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటు చేస్తారు. జూరాల ప్రాజెక్టులో కూడా ఐదు స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటు చేశారు. అయితే రెగ్యులేటర్లు ఏర్పాటు చేయడం మర్చిపోయారు. వాస్తవంగా ఏ సాగునీటి ప్రాజెక్టులో నైనా స్కవర్ స్లూయిస్ రంధ్రాలకు ఏర్పాటు చేసే సమయంలో రెగ్యులేటర్లు కూడా ఏర్పాటు చేస్తారు. వరదల సమయంలో అవి పనిచేసే విధంగా చూస్తారు. జూరాల ప్రాజెకు నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటయితే చేశారు కానీ వాటికి రెగ్యులేటర్లు ఏర్పాటు చేయడాన్ని విస్మరించారు. ఆ తరువాత కాలంలో చాలా సమస్యలు వచ్చి చేరాయి. నదికి వరదలు వచ్చిన సమయంలో రెగ్యులేటర్లును తెరిచి ఉంచాలి. వరదలు తగ్గుముఖం పట్టినప్పుడు తిరిగి వాటిని మూసివేయాలి. ఇలా చేయడంతో ప్రాజెక్టు వచ్చే వరద జలాల ద్వారా వచ్చి చేరే సిల్ట్ ప్రాజెక్టులో పేరుకుపోకుండా స్కవర్ స్లూయిస్ రంధ్రాల ద్వారా దిగవకు వెళ్తుంది. జూరాల ప్రాజెక్టులో సిల్ట్ పేరుకుపోకుండా ఐదు స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటుచేశారు. ప్రాజెక్టు జాతికి అంకితం అయ్యాక కొన్నేళ్ల వరకు అవి పనిచేశాయి వాటికి రెగ్యులేటర్లు ఏర్పాటు చేయకపోవడంతో సమస్య ఎ దురైంది. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలు ఈ స్కవర్ స్లూయిస్ ద్వారా దిగువకు వెలుతున్నాయని, దీంతో ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గుతు వస్తోందని, ప్రాజెక్టు పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు వీటిని మూసి వేయాలని డిమాండ్ చేయడంతో స్పందించిన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ స్కవర్ స్లూయిస్ రంధ్రాలను మూసివేయించింది. అప్పటి నుంచి భారీ వరదల సమయంలో ప్రాజెక్టులో ఏటా వందలాది క్యూబిక్ మీటర్ల సిల్ట్ పేరుకు పోతూ వస్తోంది. 2009లో వచ్చిన భారీ వరద వల్ల ప్రాజెక్టులో వేలాది క్యూబిక్ మీటర్ల సిల్ట్ పేరుకుపోయిందని ప్రాజెక్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం తగ్గుతూ వస్తోందని అభిప్రాయపడుతున్నారు. ప్రాజెక్టుకు ఉన్న స్కవర్ స్లూయిస్ మూసివేయడంతో ఏటా సిల్ట్ పేరుకుపోతుంది తప్పితే అది బయటకు వెళ్లే దారి కనిపించడం లేదు.





జూరాల.. పూడిలా

ఆయకట్టుపై ప్రభావం.. ?


జూరాల ప్రాజెక్టులో సిల్ట్ పేరుకుపోవడంతో భవిష్యత్X లో స్థిరీకరించిన ఆయకట్టుకు సాగునీరుఅందే అవకాశాలు ఉండవనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి. జూరాల ప్రాజెక్టుకు బచావత్ ట్రిబ్యునల్ 17టీఎంసీలు కేటాయించింది. ప్రాజెక్టును 11.85టీఎంసీలకు డిజైన్‌చేశారు. ప్రస్తుతం 9.6టీఎంసీలు మాత్రమే నిల్వ చేస్తున్నారు. సుమారు 2.25టీఎంసీలు తక్కువగా నిల్వ చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు కింద ఆరుతడి పంటలు వేసుకోవాలని మొదటి నుంచి రైతులకు చెబుతూ వస్తున్నారు. రైతులు మాత్రం మెట్ట పంటలు సాగుచేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల కింద లక్షా 2వేల ఎకరాలకు సాగునీరందిస్తామని ఐఏబీ సమావేశంలో తీర్మానించారు. 2010లో జరిగిన ఐఏబీ సమావేశంలో లక్షా 7వేల 142 ఎకరాలు ప్రాజెక్టు కింద స్థిరికరించడం జరిగిందని అధికారులు సమావేశం ముందు ఉంచారు. ఈ ఏడేళ్లలో 5,142ఎకరాలకు సాగునీరు అందలేదని తెలుస్తోంది. దీనికి కారణం సిల్ట్ ప్రభావమేనని రైతాంగం అంటోంది. ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు పునరుజ్జీవం పేరుతో ఆధునీకీరించి నట్లే వచ్చే వేసవిలోనైనా జూరాల ప్రాజెక్టును పునరుజ్జీవంలో భాగంగా సిల్ట్ తొలగించే పనులు చేపట్టాని కోరుతున్నారు.

ప్రభుత్వం వదులుకుంది..

ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి రెండేళ్ల క్రితం వచ్చిన అవకాశాన్ని ప్రభుత్వం వదులుకుంది. సిల్ట్ తొలగించే పనిని ఈ ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం కూడా లేదు. వేసవిలో నైనా వాటిని తొలగించే ప్రతిపాదనలు తయారు చేస్తారో లేదో వేచి చూడాలి. ఉత్తర తెలంగాణలో పలు ప్రాజెక్టులకు పునరుజ్జీవం పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు కాలువల ఎత్తు పెంపుకోసం తయారు చేసిన ప్రతిపాదనలను ఆజాబితాలో చేర్చాలి.

● డీకే అరుణ, ఎమ్మెల్యే గద్వాల

టంగ్ ట్విస్టర్స్



1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్



సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్ ' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్ లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్ లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్స్, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరినీ ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ క్యాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





